సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం 6-1-2018



పుంజుకుంటున్నాయ్

- కోడి పందేలకు సిద్ధమవుతున్న ఏర్పాట్లు
- సై అంటున్న నేతలు, పందేలరాయుళ్లు
- చర్యలు తప్పవంటున్న పోలీసులు

2లో

యువజన సదస్సులో మాట్లాడుతున్న రోజా, చిత్రంలో సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి తదితరులు



రాక్షస పాలనకు చరమ గీతం

- సింహపురి నుంచే సింహనాదం
- యువజన సదస్సులో వైఎస్సార్ సీపీ ముఖ్యనేతల పిలుపు
- ఉప్పెనలా తరలివచ్చిన యువత

నెల్లూరు (సెంట్రల్):

చంద్రబాబు సాగిస్తున్న అరాచక, రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు అంతా సన్నద్ధం కావాలని వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. అహంకార పూరితంగా పాలన సాగిస్తున్న చంద్రబాబుకు యువత బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. అందుకు సింహపురి నుంచే సింహనాదం మోగిద్దామంటూ సమర శంఖం పూరించారు. నెల్లూరు వీఆర్సీ సెంటర్‌లోని టౌన్‌హాల్‌లో 'జగనన్న కోసం' పేరిట శుక్రవారం నిర్వహించిన యువజన సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి యువత పెద్దఎత్తున తరలివచ్చింది. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే రోజా మాట్లాడుతూ సింహం లాంటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తోడుగా సింహపురి గడ్డనుంచే పిడికిలి బిగించి చంద్రబాబుకు దిమ్మతిరిగేలా చేద్దామన్నారు. పార్టీ రీజినల్ ఇన్‌చార్జి సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అహంకారపూరితంగా సాగిస్తున్న రాక్షస పాలనకు చరమగీతం పాడదామన్నారు. ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు అనేక అవకాశాలు ఇచ్చే ప్రత్యేక హోదాను చంద్రబాబు తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. ఓటుకు

- మిగతా 2లో..

'పుంజు'కుంటున్నాయ్



బుచ్చిరెడ్డిపాళెం :

సంక్రాంతి సమీపిస్తోంది. సంబరాల మాటున ఇప్పటికే చాటుమాటున కోడి పందేలు మొదలయ్యాయి. భోగి మొదలుకుని కనుమ వరకు భారీఎత్తున పందేలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. కోళ్లను బరిలోకి దింపేందుకు నేతలు, పందేలరాయుళ్లు సై అంటున్నారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తామని, పందేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇచ్చేది లేదని పోలీసులు ఎప్పటిలా గంభీరంగా ప్రకటిస్తున్నారు. రాజకీయ నేతలు రంగంలోకి దిగుతుండటంతో పోలీస్ ప్రకటనలు అమలవుతాయా లేక తాటాకు చప్పుళ్లుగానే మిగిలిపోతాయా అనేది త్వరలోనే తేలనుంది.

తీరప్రాంతాలే వేదికగా..

కోడి పందేలకు తీర ప్రాంతాలను వేదికగా చేసుకుంటున్నారు. విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయతీ పరిధిలో పందేలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఊటుకూరు పంచాయతీ పరిధిలో గత ఏడాది ఆగిన పందేలను ఈసారి కొనసాగించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు, జొన్నవాడ పెన్నా నదిలో ఇప్పటికే చాటుమాటుగా పందేలను నిర్వహిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతాల్లో పందేలు నిర్వహించి, పోలీసులకు దొరికిన విషయం తెలిసిందే. సంగం మండలం దువ్వూరు, మక్తాపురం ప్రాంతాల్లో ఏర్పాట్లు పుంజుకుంటున్నాయి. బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు ప్రాంతంలోనే గతంలో కోడిపందేలు వేసేవారు. బయట ప్రాంతాల నుంచి వచ్చి మరీ పందేలు నిర్వహించేవారు. ఈసారి పందేలు వేసే బరులు మరింతగా పెరిగే పరిస్థితి కనిపిస్తోంది.

పుంజులకు డిమాండ్

బుచ్చిరెడ్డిపాళెంలో పందెం పుంజులకు మంచి డిమాండ్ ఏర్పడింది. కొందరు బాదం, పిస్తా, జీడిపప్పుతో కూడిన పౌష్టికాహారం అందించి మరీ వాటిని పెంచుతున్నారు. కొందరైతే పుంజులకు మద్యం సైతం తాగిస్తున్నారు. బయట ప్రాంతాల వారు వీటిని కొనుగోలు చేస్తున్నారు. డిమాండ్ ఏర్పడటంతో పందెం కోళ్ల ధరలు వేలాది రూపాయలు పలుకుతున్నాయి.

రూ.వంద నుంచి లక్షల్లో..

దామరమడుగు పెన్నా నదిలో సుదూరంగా ఇప్పటికే కోడి పందేలు వేస్తున్నారు. రూ.వంద నుంచి రూ.లక్షల పందెం కడుతున్నారు. ఇక్కడి బరుల్లో ప్రస్తుతం 10 నుంచి 20 మంది పాల్గొంటుండగా.. సంక్రాంతి నాటికి వందలాది మందితో జరిగే అవకాశం ఉంది.

హైకోర్టు ఆదేశాలు అమలయ్యేనా!

కోడి పందేలు నిర్వహించడం నేరమని హైకోర్టు నిషేధం విధించింది. ఇవి జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఉమ్మడి హైకోర్టు స్పష్టం చేసింది. పోలీసులు సైతం వీటిని జరగనివ్వబోమని చెబుతున్నారు. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్ యాక్ట్ 1960, ఏపీ గేమింగ్ యాక్ట్ 1974 ప్రకారం కేసులు నమోదు చేస్తామని చెబుతున్నారు. అయితే, చివరి వరకు ఈ మాటపై నిలబడతారా లేదా అనేది చర్చనీయాంశమైంది. నిజాయితీ అధికారిగా పేరు తెచ్చుకున్న ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆధ్వర్యంలో కోడిపందేలకు చెక్ పడుతుందని పలువురు భావిస్తున్నారు.

రాక్షస పాలనకు చరమ గీతం



యువజన సదస్సుకు హాజరైన యువకులు, కార్యకర్తలు



వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

▶ మొదటి పేజీ తరువాయి

నోటు కేసు నుంచి తప్పించుకునేందుకే ఇలా చేశారన్నారు. పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత సత్తా ఏమిటో టీడీపీ ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. పార్టీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వైఎస్సార్ సీపీకి కంచుకోటగా ఉందన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి సైనికులుగా ముందుకు కదులుదామన్నారు. గూడూరు నియోజవర్గ సమన్వయకర్త మేరిగ మురళి మాట్లాడుతూ మోసాలతో ఎంతోకాలం పాలించలేరనే విషయాన్ని చంద్రబాబు గ్రహించాలన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ పొట్టేళ్ల శిరీష మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మహిళలే గుణపాఠం చెబుతారన్నారు. సదస్సులో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

యువతకు పెద్దపీట : కాకాణి



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రత్యేక స్థానం ఉంటుందని సర్వేపల్లి ఎమ్మెల్యే, నెల్లూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల సంగతి ఏమోకానీ చంద్రబాబు కుమారుడు లోకేష్‌కు మాత్రం మంత్రి పదవి ఇచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని తాంత్రిక పూజలు చేయించినా చంద్రబాబును ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. యువత మరింత ఉత్సాహంతో ముందుకు అడుగేసి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ సీపీని తిరుగులేని శక్తిగా చేద్దామన్నారు.

యువత వల్లే భవిష్యత్ : కిలివేటి



యువత చేతిలోనే దేశ, రాష్ట్ర భవిష్యత్ ఉందని తిరుపతి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. వైఎస్సార్ సీపీలో యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. విడిపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అన్ని రకాలుగా మేలు కలుగుతుందన్నారు. చంద్రబాబు మాత్రం హోదాకు అడ్డు తగులుతున్నారన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం అడుగులో అడుగేద్దామన్నారు. హోదా వద్దని, ప్రత్యేక ప్యాకేజీ చాలన్న చంద్రబాబుకు బుద్ధి చెబుదామన్నారు.

ఎన్నికలకు ఎప్పుడొచ్చినా సిద్ధం : రామిరెడ్డి



ఎన్నికలు ఎప్పుడొచ్చినా చంద్రబాబును ఎదుర్కొనేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు ఎన్నో విధాలుగా యువతను మోసం చేస్తున్నారన్నారు. యువత భవితను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరాటాలు సాగిస్తున్నారని చెప్పారు.

అరాచక పాలన సాగుతోంది : కోటంరెడ్డి



రాష్ట్రంలో దుర్మార్గపు, అరాచక పాలన సాగుతోందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓట్ల కోసం అబద్ధాలు చెప్పే నాయకుడు కాదని, నిజాయితీ రాజకీయాలకు చిరునామాగా ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని తాము గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డిని చూసి గర్వపడుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా చిరగడం ఖాయమని, వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం తథ్యమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చి చూద్దామనే చర్చ ప్రజల్లో జరుగుతోందన్నారు.

విజయమో.. వీర స్వర్గమో : అనిల్‌కుమార్



నిజాయితీగా రాజకీయాలు చేసే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపిద్దామని నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. విజయమో.. వీర స్వర్గమో అనే విధంగా ముందుకు సాగుదామని యువతకు పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డిని దెబ్బకొట్టాలని ఎంతోమంది చూస్తున్నారన్నారు. మనమంతా కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకుని వద్దామన్నారు. ప్యాకేజీలకు అమ్ముడుపోయే కొందరు సినిమా వాళ్లు జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. చిరంజీవి తొమ్మిదేళ్ల కష్టంలో ఉంటే పట్టించుకోని ఒకాయన.. ఇప్పుడు మాత్రం అన్నకు ద్రోహం చేసిన వాళ్లను వదలనంటూ వస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రతో టీడీపీలో వణుకు పుడుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా అండగా ఉందనే విషయాన్ని రానున్న ఎన్నికల్లో నిరూపిస్తామన్నారు.

ఘరానా మోసగాడు చంద్రబాబు : నల్లపరెడ్డి



ఘరానా మోసగాడు సీఎం చంద్రబాబు అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న టీడీపీ ప్రభుత్వానికి యువతే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో యువత ప్రధాన భూమిక పోషించి తెలుగుదేశం పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. త్వరలో జిల్లాకు రానున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా యువత అడుగు ముందుకు వేయాలన్నారు.

విజయం కానుకగా ఇద్దాం : బొమ్మిరెడ్డి



జిల్లాలో వైఎస్సార్ సీపీకి తిరుగులేని మెజార్టీ తీసుకొచ్చి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని జెడ్పీ చైర్మన్, వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న ఎన్నికలలో అందరం సమష్టిగా కష్టపడి అధికారంలోకి వద్దామన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ప్రజల దీవెనతో ముందుకు వెళదామన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

తూర్పుచెన్నంపల్లి (వరికుంటపాడు): మండలంలోని తూర్పు చెన్నంపల్లిలో ప్రమాదవశాత్తు చెట్టుమీద నుంచి పడి శుక్రవారం సీలం శ్రీనివాసులు (42)అనే వ్యక్తి మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు.. మృతుడు గొర్రెపిల్లల మేత కోసం ఉదయం గ్రామ సమీపంలోని చెట్టు ఎక్కి కొమ్మలు నరుకుతున్నాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు జారి కింద ఉన్న బండపై పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పామూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. ఘటనా స్థలాన్ని ఉదయగిరి ఎస్సై ఎన్.ప్రభాకర్ పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



ఘటనా స్థలంలో మృతదేహం

దొరవారిసత్రం: పోలిరెడ్డిపాళెం గ్రామం సమీపంలోని జాతీయ రహదారిని దాటుతున్న మన్నేపల్లి రవీంద్ర(32) అనే వ్యక్తిని గుర్తుతెలియని వాహనం శుక్రవారం ఢీకొనడంతో మృతి చెందాడు. స్థానిక ఎస్సై సీహెచ్ కోటిరెడ్డి కథనం మేరకు.. డక్కిలి మండలం దగ్గోలు గ్రామానికి చెందిన రవీంద్ర చెన్నైకు పని మీద వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. పోలిరెడ్డిపాళెం వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో నెల్లూరు నుంచి సూళ్లూరుపేట వైపునకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం అతనిని ఢీకొట్టింది. ఈ ఘటనలో తలపై తీవ్రగాయాలు కావడంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు జోబులోని ఆధార్ నంబరు ప్రకారం డక్కిలి మండలంలోని దగ్గోలు గ్రామం చెందిన వాడిగా గుర్తించి సమాచారం అందించారు. మృత దేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ బోల్తా - ఒకరి దుర్మరణం

వెంకటంపేట(దుత్తలూరు): ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి బోల్తా పడటంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు, కుటుంబసభ్యుల కథనం మేరకు.. వెంకటంపేట గ్రామానికి చెందిన బంకా నాగరాజు(35) బెంగళూరులో బేల్దారి కూలీగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం సొంత గ్రామంలోనే పనులకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి పని నిమిత్తం నందిపాడుకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి సొంత గ్రామానికి తిరిగి వస్తున్నాడు. వెంకటంపేట సమీపంలోని హుస్సేని బీఈడీ కళాశాల సమీపంలో రోడ్డు మలుపు వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి బోల్తాపడింది. నాగరాజు రోడ్డు మార్జిన్‌పై ఒక్కసారిగా పడటంతో తలకు వెనుకభాగాన బలమైన గాయమైంది. స్థానికులు గమనించి 108 వాహనంలో ఆత్మకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నాగరాజు మృతదేహం వద్ద భార్య, చిన్నారులైన కుమార్తెలు రోదిస్తున్న ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. స్థానిక ఎస్సై ఎం.వెంకటరాజేష్ గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నాగరాజు మృతదేహాన్ని ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు కనసాని సుబ్బారెడ్డి, పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. శవ పంచనామా నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.



మృతదేహాన్ని సందర్శించిన ఎంపీపీ తదితరులు (ఇన్‌సెట్‌లో) మృతుడు నాగరాజు (ఫైల్‌ఫోటో)

ఎలుకలు పట్టేందుకు వెళ్లి..

పొదలకూరు: మండలంలోని విరువూరు గ్రామంలో శుక్రవారం గుంటూరు జిల్లా దాచేపల్లికి చెందిన యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్సై అల్లూరు జగత్‌సింగ్ కథనం మేరకు వివరాలు.. వరిచేలల్లో ఎలుకలను పట్టేందుకు వచ్చిన నల్లబోతుల గంగయ్య (38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నెల్లూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు గంగయ్య

ఇద్దరికి జైలు శిక్ష

కోవూరు: నమ్మకంగా ఉంటూ పలు వస్త్ర దుకాణాల యజమానులకు రూ.1.36 కోట్లను మోసం చేసిన కేసులో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్కే పెద్దఖాసి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన కె.బాలకృష్ణయ్య, కె.గోపీ కావలి పట్టణానికి చెందిన అరుణోదయ, నవోదయ వస్త్ర దుకాణాలతో పాటు నెల్లూరు అచార్య వీధికి చెందిన మరి కొందరు దుకాణాల యజమానులతో వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారు. ఈ క్రమంలో బాలకృష్ణయ్య, గోపీలు దుకా ణ యజమానుల వద్ద రూ.1.36 కోట్ల సరుకును అప్పుగా తీసుకొని తిరిగి నగదును చెల్లించలేదు. అందుకు సంబం దించిన వివరాలతో దుకాణాల యజమానులు 2015 ఫిబ్రవరి 26న బుచ్చి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో కె.బాలకృష్ణయ్య, కె.గోపీలకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.5వేల జరిమాన విధించారు. జరిమాన చెల్లించకుంటే మరో ఐదు మాసాలు అదనంగా శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ఏసీపీ వెంకటేశ్వరరెడ్డి వాదించారు.

ఇసుక ట్రాక్టర్ ఢీ -ముగ్గురికి తీవ్రగాయాలు



క్షతగాత్రులు మోహన్, హరిబాబు

పొదలకూరు: ఇసుక ట్రాక్టర్ ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం పట్టణ సమీపంలోని కాకాణి నగర్ వద్ద జరిగింది. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల మేరకు.. సైదాపురం మండలం తురిమెర్లకు చెందిన వెంకటరమణమ్మ పాలబూత్‌లో పాలు పోసి గ్రామానికి వెళ్లేందుకు రోడ్డుపై నిలబడి ఉంది. ఈ క్రమంలో ఇసుకట్రాక్టర్‌తో వేగంగా వస్తున్న.. వెంకటరమణమ్మను తప్పించే క్రమంలో.. ఎదురుగా బైక్‌పై వస్తున్న మనుబోలు మండలం కొమ్మలపూడికి చెందిన మోహన్(25), నెల్లూరు ఎన్టీయార్‌నగర్‌కు చెందిన హరిబాబు(30)ను ఢీకొట్టారు. వీరు సెంట్రింగ్ పని నిమిత్తం.. పొదలకూరులో బైక్‌కు పెట్రోలు పట్టుకుని నెల్లూరు రూరల్ మండలం ఉప్పుటూరుకు వెళ్తుండగా.. ప్రమాదం జరిగింది. హరిబాబుకు కాలు విరిగింది. మోహన్ తలకు బలమైన గాయమైంది. మోహన్ పరిస్థితి విషయంగా ఉందని తెలిసింది. ట్రాక్టర్ నుంచి తప్పించుకునే యత్నంలో వెంకటరమణమ్మ పక్కనే రాళ్లపై పడటంతో ఆమెకు కూడా గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం నెల్లూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు.

కొయ్యల మిల్లులో అగ్ని ప్రమాదం

- రూ.2లక్షల ఆస్తినష్టం

గూడూరు రూరల్: గూడూరు పట్టణ సమీపంలోని తిలక్‌నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీసాయి కృష్ణ మిల్లులో శుక్రవారం తెల్లవారు జామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. మిల్లులోని విద్యుత్ మీటరు వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో మిల్లుకు ఉపయోగించే మోటార్లు, పరికరాలు, కలప కాలిపోయాయి. దీంతో స్థానికులు యజమాని కె.చినస్వామికి సమాచారం అందించారు. యజమాని అక్కడి చేరుకుని గూడూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.2లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారులు అంచనా వేశారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



అగ్నికి ఆహుతైన కొయ్యల మిల్లు

మద్యానికి డబ్బులు ఇవ్వలేదని..



మనుబోలు: పురుగు మందు తాగి ఓ వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురై.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. వెంకన్నపాలెం దళితవాడకు చెందిన రాయపు ఎల్లయ్య కుమారుడు రాయపు శిఖమయ్య(35) మద్యానికి బానిసయ్యాడు. డిసెంబర్ 31 రాత్రి మద్యం పూటుగా సేవించి మళ్లీ మందుకు డబ్బు కావాలని భార్యను అడిగాడు. ఆమె లేవని చెప్పడంతో ఇంటిలో ఉన్న పురుగు మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం శిఖమయ్యను గూడూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 2న నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు మనుబోలు ఏఎస్‌ఐ సుబ్బారావు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

27న నెల్లూరులో శ్రీజగన్నాథ రథయాత్ర

ఇస్కాన్ మందిర అధ్యక్షుడు డాక్టర్ సుఖదేవస్వామి

నెల్లూరు(బృందావనం): అంతర్జాతీయ శ్రీకృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ఈ నెల 27న నెల్లూరులో శ్రీజగన్నాథ రథయాత్రను వైభవంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ మందిరరాధ్యక్షుడు డాక్టర్ సుఖదేవస్వామి తెలిపారు. మినీబైపాస్ రోడ్డు సమీపంలోని ఇస్కాన్ మందిరంలో జగన్నాథ రథయాత్ర ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. జగన్నాథ రథయాత్రను నెల్లూరులో ఏడో సారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రథయాత్రలో దేశంలోని పలు ప్రాంతాలు, రాష్ట్రాలకు చెందిన 500 మంది భక్తులతోపాటు, విదేశీ భక్తులు కూడా పాల్గొంటారన్నారు. 27వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టరేట్ సమీపంలోని బారకాస్ సెంటర్ నుంచి రథయాత్ర ప్రారంభమవుతుందన్నారు. పెద్దబజార్, చిన్నబజార్, ములుమూడి బస్టాండ్ సెంటర్, సంతపేట, ఏసీ సెంటర్, ట్రంకురోడ్డు, గాంధీ బొమ్మ, వీఆర్సీ, ఆర్టీసీ, కేవీఆర్ పెట్రోల్ బంక్, ఎంజీబీ మాల్, కొండాయపాళెం గేట్, రవీంద్రనగర్ మీదుగా మినీబైపాస్ రోడ్డులోని పీవీఆర్ కల్యాణ మండపం వరకు రథయాత్ర సాగుతుందని తెలిపారు. ముగింపు సందర్భంగా రాత్రి 7 గంటలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఇస్కాన్ స్వామీజీల సందేశం ఉంటుందని తెలిపారు. రాత్రి 9 గంటలకు జగన్నాథ్, బలదేవ్, సుభద్ర దర్శనం, చప్పన్‌భోగ్(56 వంటకాలతో నివేదన), హారతి కీర్తన, దీపహారతులు తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు జిల్లా రైస్‌మర్చంట్స్ అసోసియేషన్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గునుపాటి మురళీకృష్ణారెడ్డి, జీపీఆర్ వెంకటకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు,తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. సమావేశంలో రథయాత్ర కోఆర్డినేటర్లు డీవీఎస్ గిరి, వీవీ కృష్ణారెడ్డి, మందిరం మేనేజర్ రాజశేఖర్‌దాసు, తదితరులు పాల్గొన్నారు.



జగన్నాథ రథయాత్ర ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

సీపీఎస్ రద్దు కోరుతూ 9న ఆందోళన

• ఏపీ ఎన్జీఓ నాయకులు

నెల్లూరు(పొగతోట): కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రం, తాలుకా కార్యాలయాల ఎదుట ఈ నెల 9వ తేదీన చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాల్లో ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీఓ అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్‌రావు, రమణారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీఓ హోమ్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కులను కాలరాయడం అంటే మానవతా విలువలను విస్మరించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో నడుస్తున్న పాలకులు ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీ ఎన్జీఓ నాయకులు పెంచలరావు, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, రమేష్‌బాబు, పెన్షన్ సాధన సమితి నాయకులు ఖాజారహంతుల్లా, సతీష్‌బాబు, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏపీఎన్జీఓ నాయకులు

సోమశిలలో 37.29 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో శుక్రవారం సాయంత్రానికి 37.29 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 286 క్యూసెక్కుల వంతున ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుండి డెల్టాకు 2300, ఉత్తర కాలువకు 450, దక్షిణ కాలువకు 400 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నారు. జలాశయంలో 93.503 మీటర్ల నీటిమట్టం నమోదైంది. సగటున 118 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 16.31 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 16.31 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయ ఈఈ కృష్ణకుమార్ తెలిపారు. సాగు, తాగునీటికి సత్యసాయిగంగ కాలువ ద్వారా రెండు వేలు, పిన్నేరువాగుకు 150, మొదటి బ్రాంచ్ కాలువకు 50, లోలెవల్ స్లూయిస్‌కు 170, ఎడమ కాలువకు 120 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నామని వివరించారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 30.6°/కనిష్టం: 20.8°

నేడు
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 21 డి.సె.

ఆదివారం
చిరుగాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వాతావరణం వేడిగా ఉంటుంది.
గరిష్టం 33 డి.సె.కనిష్టం 22 డి.సె.

సోమవారం
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 21 డి.సె.

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

నెల్లూరు బులియన్

బంగారం	
ఒక గ్రాము	రూ.2,818
సవర	రూ.22,544
వెండి కిలో	రూ.42,000
గ్రాము రిటైల్ ధర	రూ.42.00

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు



బ్రాయిలర్	₹ 94
లేయర్	₹ 60
బ్రాయిలర్ చికెన్	₹152
స్కిన్‌లెస్ చికెన్	₹ 178
లేయర్ చికెన్	₹ 102

నిమ్మ ధరలు(బస్తా)



	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	550	1000	300
గూడూరు	600–800	900–1800	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
30.0°/16.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00	న్యూస్ ఫీచర్
ఉ.08.30	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	న్యూస్ ఫీచర్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.12.00	మూవీ మ్యాటర్స్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.08.00	సాక్షి న్యూస్
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యాక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం



మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సిటీ - 99492 63138 సెంట్రల్ - 80088 95007 పొగతోట - 94415 23048 స్టోన్‌హౌస్‌పేట- 93471 06165 బృందావనం - 90303 48021 క్రైమ్ - 94939 49370



ఉపకార వేతనాలు విడుదల చేయాలి



నెల్లూరు(అర్బన్): పెండింగ్‌లోని ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బాలాజీనగర్‌లోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీలు 83,680 మంది ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకున్నా, ఇంకా 15వేల మంది విద్యార్థులకు ఆన్‌లైన్ సమస్యలు తీరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పులు సరిదిద్ది ఉపకార వేతనాలు ఇవ్వకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి నందకిరణ్ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేస్తాం

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): పేదల సొంతింటి కలను నిజం చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాబాటలో భాగంగా 98వ రోజైన శుక్రవారం ఆయన టెక్కేమిట్ట, ఎర్రకట్ట ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాత్రి 37వ డివిజన్ రాజగోపాలపురంలోని ఆనంద్‌సింగ్ ఇంట్లో బస చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి ఉదయం ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఇంటి అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సొంతిల్లు మంజూరు చేయించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఏళ్ల క్రితం నెల్లూరుకు తరలి వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. చాలీచాలని ఇరుకు ఇళ్లు, అద్దె ఇళ్లలో గడుపుతున్న వారికి పక్కాఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు పక్కాఇళ్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే తప్పకుండా రూరల్ నియోజకవర్గంలోని ఇళ్లు లేని పేదల అందరికీ పక్కాఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే సంధానిబాషా, రియాజ్, ఖలీల్, సుబ్బారెడ్డి, బషీరా, సుబహాని, అశోక్, కృష్ణ, శారద, పెంచలయ్య, సుబ్బాచారి, కృపాచారి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

నెల్లూరు(టౌన్): విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుని వాటికనుగుణంగా ముందుకు సాగాలని మోటివేటర్ గుర్రం రవికుమార్ సూచించారు. నగరంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఎన్ శివారెడ్డి, జీఎం సుబ్బారావు, ప్రిన్సిపల్ షరీఫ్, డీన్ సుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నెల్లూరు(క్రైమ్): నగరంలోని హరితాలాడ్జిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో మూడోనగర పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బీ పాపారావు తన సిబ్బందితో శుక్రవారం వేకువన దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.30వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

మరికొన్ని జోన్ వార్తలు 12లో

గ్రిగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సెయింట్‌పీటర్స్ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు నగర నియోజకవర్గ గ్రిగ్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని రంగనాయకులపేటలోని సెయింట్‌పీటర్స్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ రెవ.జాన్‌బాస్కో తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అభినందించారు. సీనియర్ బాలుర ఫుట్‌బాల్, హాకీ పోటీల్లో ద్వితీయ, సీనియర్ బాలికల బాస్కెట్‌బాల్, హాకీ పోటీల్లో ప్రథమ, హ్యాండ్‌బాల్‌లో ద్వితీయస్థానం సాధించారని ఆయన తెలిపారు. అథ్లెటిక్స్1500 మీటర్ల పరుగులో ఎన్ జశ్వంత్ ప్రథమ, 400, 800మీటర్ల పరుగులో ఎన్ వంశీ ద్వితీయ, లాంగ్‌జంప్‌లో హేమలత తృతీయస్థానాన్ని సాధించారని వివరించారు. ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు జయకర్ పాల్గొన్నారు.

ఎస్వీఆర్ విద్యార్థుల సత్తా

జాకీర్‌హుస్సేన్‌నగర్‌లోని ఎస్వీఆర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో గ్రిగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కరస్పాండెంట్ అందె శ్రీనివాసులు మాట్లాడుతూ సీనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో ప్రథమ, లాంగ్‌జంప్‌లో ద్వితీయ, తృతీయ, హైజంప్‌లో ద్వితీయ,జావెలిన్ త్రోలో తృతీయ, డిస్కస్ త్రోలో తృతీయ స్థానం సాధించారని తెలిపారు. హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలుష్య కోరల్లో తీరప్రాంతాలు

నెల్లూరు(బారకాసు): జిల్లాలోని తీర ప్రాంతాలతోపాటు నెల్లూరు నగరం కాలుష్య కోరల్లో చిక్కుకుందని, దీంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలను కాపాడుకునేందుకు రైతులకు తెలుగు గంగ నీరు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దగదర్తి ఎయిర్‌పోర్టు, దుగరాజపట్నం పోర్టు ప్రజల ఆకాంక్ష అని, రెండింటికి ఉన్న ఆటంకాలను తొలగించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని, కార్మికులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నడికుడి– శ్రీకాళహస్తి రైల్వే పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏసీనగర్‌కు చెందిన ఆర్యవైశ్య నాయకుడు యడ్లపల్లి సురేష్‌బాబు పలువురు యువకులతో పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ నేత సురేష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సమావేశంలో పార్టీ శ్రేణులు కరణంభాస్కర్, మొద్దు శ్రీను, మారుతికుమార్‌రెడ్డి, శ్యాం, బండారు సురేష్‌నాయుడు, సాయిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రాబ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

జోనల్ ఆఫీస్, భాగ్యనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. ఫోన్ : 08592 - 228811

ఈ-వేలం - విక్రయ ప్రకటన
(సెక్యూరిటి ఇంటరెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9)

ఈ దిగువ తెలుపబడిన ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు/ సహ-అర్జీదారులు ఆంధ్రాబ్యాంకు వారినుండి ఋణ సౌకర్యములు పొంది తిరిగి బ్యాంకుకు చెల్లించుటలో విఫలమైనారు. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్ 54 ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఆంధ్రాబ్యాంక్** వారు వెబ్‌సైట్ / పోర్టల్ :www.tendervizard.com/ANB ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తులను ఈ-వేలముద్వారా బహిరంగ వేలములో విక్రయించుటకు నిర్ణయించడమైనది.

తనఖాపుంచిన ఆస్తులకు రిజర్వుధర ఈ క్రింది తెలుపబడిన విధంగా నిర్ణయించడమైనది. దానికన్నా తక్కువకు ఆస్తి విక్రయించబడదు.

వేలములో పాల్గొనుటకు ఆసక్తిగల వ్యక్తులు ధరావత్తు సొమ్ము (రిజర్వు ధరలో 10%)ను **అధీకృత అధికారి, సంబంధిత శాఖ, బ్రాంచి కోడ్, ఐఎఫ్‌యస్‌సి కోడ్‌లకు** EFT / RTGS / NEFT ఫండ్ ట్రాన్స్‌ఫర్ టు క్రెడిట్ అకౌంట్ నెం.లకు జమ చేయాలి. **ధరావత్తు సొమ్మును ది.07-02-2018 సా॥ 4.00 గం॥ల లోపుగా జమచేయవలెను.**

ఆసక్తిగల కొనుగోలుదారులు ధరావత్తుసొమ్మును చెల్లించిన తరువాత దిగువ పేర్కొన్న ఈ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పేరు నమోదుచేసుకొని వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవలెను. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకొనుటకు, డేటా అప్‌లోడ్ చేయుటకు, బిడ్ సమర్పించుటకు మరియు ఈ వేలముపై శిక్షణ కూడా ఎటువంటి ఖర్చులేకుండా సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పొందవచ్చును.

ఆసక్తిగల కొనుగోలుదారులు ధరావత్తుసొమ్మును NEFT / RTGS ద్వారా చెల్లించినతరువాత, పొందిన యూజర్ ఐడి / పాస్‌వర్డ్ ద్వారా అధీకృత అధికారి నుండి పొందిన అనుమతుల మేరకు ఈ-వేలములో పాల్గొనవలెను.

ఆస్తిని **ది.08-02-2018 వ ఉదయం గం॥ 11:00 ని॥ల నుండి ఉదయం గం॥ 12:00 ని॥ల (1 గం॥) మధ్య వేలము** ముగించేవరకు / ముగిసేవరకు వెబ్‌సైట్ : **https://www.antaressystems.com (M/s. Antares Systems Limited)** ప్రతి దానికి 5 నిమిషాల వ్యవధి పొడిగింపుతో ఈ-వేలము వేయబడును.

వేలములో ఎవరు ఎక్కువ ధర / బిడ్ ఇవ్వజూపుతారో వారికే ఆస్తి అమ్మబడును. మరియు బ్యాంకు వారు వేలమును నిర్ధారిస్తారు.

స్థిరాస్తులకు సంబంధించి అమ్మకము ముగిసిన వెంటనే విజేతఅయిన బిడ్డరు / కొనుగోలుదారు అమ్మకములో 25% సొమ్మును/ బిడ్ అమౌంట్ ధరావత్తు సొమ్మును కలుపుకొని వెంటనే చెల్లించవలెను. అదే రోజున లేదా తరువాత ఆఫీసు పనిదినమున అధీకృత అధికారికి చెల్లించవలెను. విఫలమైనచో ఆస్తి తిరిగి విక్రయించబడును.

మిగిలిన 75% సొమ్మును 15 రోజులలోపుగా చెల్లించవలెను. ఒకవేళ విజయవంతమైనపాటదారు పైనపేర్కొన్నవిధముగా సొమ్మును చెల్లించుటలో విఫలమైన పక్షంలో, అప్పటివరకు వారు చెల్లించిన సొమ్ము కోల్పోవును. మరియు బ్యాంకు ఆస్తులను స్వేచ్ఛగా తిరిగి అమ్మబడును.

బ్యాంకుకు తెలిసి ఆస్తిపై ఋణభారములు ఏమి లేవు/ ఆస్తి బ్యాంకుకు తెలిసిన క్రింద ఋణభారములకు లోబడి ఉండును. ఆసక్తిగల పార్టీలు ఆస్తిని ది.20-01-2018న ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మేనేజర్ గారి దగ్గర ముందుగా సరియగు అపాయింట్‌మెంట్ తీసుకొని వారిని సంప్రదించి తనిఖీచేసుకోవచ్చును.

ఆదాయ పన్ను చట్టం 1961 యొక్క సెక్షన్ 194-1ఎ ప్రకారం, అమ్మకము **రూ.50,00,000/-(అక్షరాల యాభై లక్షల రూపాయలు మాత్రము)** మరియు ఆపై ఉన్నచో అమ్మకముపై టి.డి.యస్. 1% అన్వయించును. అమ్మకపు ధర నుండి 1% టి.డి.యస్. సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు తగ్గించుకొని, అమ్మకపుదారునిగా బ్యాంకు పేరు మరియు పాన్ నెం. AABCA7375C గల ఫారమ్ నెం.16-బి లో ఆదాయ పన్ను డిపార్ట్‌మెంట్‌కు జమచేయవలెను మరియు టి.డి.యస్. సర్టిఫికెట్ ఒరిజినల్ రసీదును బ్యాంకుకు సమర్పించవలెను.

అమ్మకం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ప్రభుత్వానికి చెల్లించదగు అన్ని చట్టపరమైన బకాయిలు, పన్నులు, ఎక్సైజ్ డ్యూటీతో సహా స్టాంప్ డ్యూటీ, ఛార్జీలు విజయవంతమైన బిడ్డరు / కొనుగోలుదారే భరించవలెను. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌నందు ఉంచబడిన నియమనిబంధనల ప్రకారము **ఆస్తి ఎక్కడ ఎలావున్నది మరియు అక్కడ అలాగే** అను పద్ధతిపై విక్రయించబడును. అమ్మకమునకు సంబంధించి బ్యాంకువారిదే తుది నిర్ణయము. దీనిని ఎవరు ప్రశ్నించుటకు వీలులేదు.

ఎటువంటి కారణములు చూపకుండానే అమ్మకమును రద్దుచేయుటకు లేదా వాయిదా వేయుటకు అధీకృత అధికారి హక్కు కలిగి ఉండును.

నెం.	ఎ) బ్రాంచ్ మరియు ఫోన్ నెం. బి) అధీకృత అధికారి సి) ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు/ సహ - అర్జీదారు పేరు డి) బాకీ మొత్తం (వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు కలిపి)	తనఖాపుంచబడిన ఆస్తి వివరాలు / రిజర్వు ధర/ ధరావత్తు/ బిడ్ పెంపుదల	ధరావత్తు చెల్లించవలసిన అకౌంట్ వివరాలు
1.	ఎ) మూలపేట శాఖ, ఫోన్ : 0861 - 2348247 బి) శ్రీ ఏ.వెంకట రమణ, అధీకృత అధికారి సి) శ్రీ గుంటకాయల ఉకకయ్య, తండ్రి : గంగయ్య & శ్రీమతి గుంటకాయల కాంతమ్మ, భర్త : శ్రీ గుంటకాయల ఉకకయ్య డి) ది.13.12.2017 నాటికి రూ.25,91,282.79 పై	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్, నెల్లూరు, నజీర్‌తోట దగ్గర, నవాబ్‌పేట, కుసుమ హరిజనవాడ, దగ్గరి డి.నెం.365, 1వ వార్డు, సర్వే నెం.418/3బి & 419/2లోని ప్లాట్ నెం.12,14,15 మరియు 16 బిట్ నెం.2 దగ్గర గల సాయిఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లోని 1125 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా ఫ్లాట్) విస్తీర్ణము గల గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.101 యొక్క యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** లిఫ్ట్ మరియు శూన్యాకాశము; **తూర్పు :** ఉమ్మడి కారిడార్ మరియు మెట్లు; **దక్షిణం :** శూన్యాకాశము; **పడమర :** శూన్యాకాశము. **రిజర్వు ధర : రూ.22,00,000/-; ధరావత్తు : రూ.2,20,000/-; బిడ్ పెంపుదల : రూ.10,000/-**	అకౌంట్ నెం. 089811100001866 ఆంధ్రాబ్యాంకు, మూలపేట శాఖ, బ్రాంచ్ కోడ్ : 0898, ఐయఫ్‌యస్‌సి కోడ్ : ANDB0000898
2.	ఎ) మూలపేట శాఖ, ఫోన్:0861 - 2326555 బి) శ్రీ ఏ.వెంకట రమణ, అధీకృత అధికారి సి) శ్రీమతి వల్లపు కవిత, భర్త : వల్లపు నారాయణ, & శ్రీ వల్లపు నారాయణ, తండ్రి : వెంకటయ్య, డి) ది.22.12.2017 నాటికి రూ.26,64,212.80 పై	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్, నెల్లూరు, నజీర్‌తోట దగ్గర, నవాబ్‌పేట, కుసుమ హరిజనవాడ, దగ్గరి డి.నెం.365, 1వ వార్డు, సర్వే నెం.418/3బి & 419/2లోని ప్లాట్ నెం.12,14,15 మరియు 16 నెల్లూరు బిట్ నెం.2 దగ్గర గల సాయి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లోని 1125 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా ఫ్లాట్) విస్తీర్ణము గల మొదటి అంతస్థు లోని ఫ్లాట్ నెం.202 యొక్క యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** లిఫ్ట్ మరియు శూన్యాకాశము; **తూర్పు :** ఉమ్మడి కారిడార్ మరియు మెట్లు; **దక్షిణం :** శూన్యాకాశము; **పడమర :** శూన్యాకాశము. **రిజర్వు ధర : రూ.22,00,000/-; ధరావత్తు : రూ.2,20,000/-; బిడ్ పెంపుదల : రూ.10,000/-**	అకౌంట్ నెం. 089811100001866 ఆంధ్రాబ్యాంకు, మూలపేట శాఖ, బ్రాంచ్ కోడ్ : 0898, ఐయఫ్‌యస్‌సి కోడ్ : ANDB0000898
3.	ఎ) హరనాథపురం శాఖ, ఫోన్:0861-2348247 బి) శ్రీ ఏ.వెంకట రమణ, అధీకృత అధికారి సి) శ్రీమతి బిల్ల రాధిక, భర్త : శ్రీ బిల్ల ప్రసాద్, & శ్రీ బిల్ల ప్రసాద్, తండ్రి : శ్రీ పెంచలయ్య డి) ది.31.12.2017 నాటికి రూ.15,14,052/- పై	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్, సత్యం జి నగర్ వద్ద గల సర్వే నెం.110/3, 110-2, 108/1లోని వృద్ధి నివాస్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ 'బి' బ్లాక్ ఫ్లాట్స్ నెంబు : 13(పి) మరియు 14 (పి)లోని 3వ మరియు 4వ అంతస్థులలో (డూప్లెక్స్ ఫ్లాట్) 1292 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలిపి) ఫ్లాట్ నెం.303 & 404 డూప్లెక్స్ రెసిడెన్షియల్ ఫ్లాట్, స్టిల్ట్ ఫ్లోర్‌లోని 90 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలిపి యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము; **తూర్పు :** శూన్యాకాశము; **దక్షిణం :** ఉమ్మడి కారిడార్; **పడమర :** ఉమ్మడి కారిడార్. **రిజర్వు ధర : రూ.12,00,000/-; ధరావత్తు : రూ.1,20,000/-; బిడ్ పెంపుదల : రూ.10,000/-**	అకౌంట్ నెం. 116211100001608 ఆంధ్రాబ్యాంకు, హరనాథపురం శాఖ, బ్రాంచ్ కోడ్ : 1162, ఐయఫ్‌యస్‌సి కోడ్ : ANDB0001162
4.	ఎ) నాయుడుపేట శాఖ, ఫోన్:08623-248065 బి) శ్రీ ఏ.వెంకట రమణ, అధీకృత అధికారి సి) సాయి సుధాకర్ బ్రోకర్స్, ప్రొప్రైయిటర్ : శ్రీ బొడ్డు సుధాకర్, తండ్రి : శ్రీ రామాంజనేయులు, & శ్రీ చింతాకని శ్రీనివాసులు నాయుడు, తండ్రి : జయరాం నాయుడు. డి) ది.31.12.2017 నాటికి రూ.12,46,664/-	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నాయుడుపేట నగర్ పంచాయతి మరియు మండలం, అగ్రహారపేట, యల్.ఎ. సాగరం (యుఅర్ఎఎఫ్) కాళహస్తి బై-పాస్ దగ్గర, జువ్వలపాలెం రోడ్‌లోని సర్వే నెం.91-2బి, పట్టా నెం.231, వార్డు నెం.3లోని, బ్లాక్ నెం.11 వద్ద గల దగ్గరి డో.నెం.3-11-65లోని 9 అంకణాలు లేక 75.86 చ॥గ॥ల విస్తీర్ణము గల యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం వైపు :** 9'-0 వెడల్పు గల కొండూరు విజయమ్మకు చెందిన స్థలం; **తూర్పు వైపు :** 1'-0 వెడల్పు గల వెలలేటి వరలక్ష్మికి చెందిన స్థలం; **దక్షిణం వైపు :** తల్లం వెంకయ్య ఆచారికి చెందిన వరండా; **పడమర వైపు :** 12'-0 వెడల్పు గల రోడ్డు. **రిజర్వు ధర : రూ.4,85,500/-; ధరావత్తు : రూ.48,550/-; బిడ్ పెంపుదల : రూ.10,000/-**	అకౌంట్ నెం. 102511000002573 ఆంధ్రాబ్యాంకు, నాయుడుపేట శాఖ, బ్రాంచ్ కోడ్ : 1025, ఐయఫ్‌యస్‌సి కోడ్ : ANDB0001025
5.	ఎ) స్టోన్ హౌస్‌పేట శాఖ, ఫోన్ : 0861 - 2326611 బి) శ్రీ ఏ.వెంకట రమణ, అధీకృత అధికారి సి) మెస్సర్స్ వెంకట రమణ ఏజన్సీస్, ప్రొప్రైయిటర్ : శ్రీ అనుమలశెట్టి సునీల్ కుమార్ & శ్రీమతి అనుమలశెట్టి హైమావతి, భర్త : వెంకటేశ్వర్లు. డి) ది.02.01.2018 నాటికి రూ.25,52,462/-	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, యంసియన్, నవాబ్‌పేట, కుమ్మరి వీధి, ప్రస్తుత డో.నెం.2-6-31, వార్డు నెం.2, పాత డి.నెం.61, క్రొత్త డి.నెం.58వద్ద గల **శ్రీమతి అనుమలశెట్టి హైమావతి, భర్త : అనుమలశెట్టి వెంకటేశ్వర్లుకి** చెందిన 8.50 అంకణములు లేక 68 చ॥గ॥ల విస్తీర్ణము గల ఆస్తి మరియు అందలి భవనము. **దీనికి హద్దులు : ఉత్తరం వైపు :** వేమూరు లలితమ్మ యొక్క ఆస్తి మరియు ఈ ఆస్తియొక్క ఉమ్మడి గోడ - 66'.0"; **దక్షిణం వైపు :** దొరడ్ల వెంకట కృష్ణయ్య యొక్క ఆస్తి మరియు ఈ ఆస్తియొక్క ఉమ్మడి గోడ - 66'.0"; **తూర్పు వైపు :** జూటూరు సుధాకర్ యొక్క ఆస్తి - 8'.6"; **పడమర వైపు :** కుమ్మరి వీధి రోడ్డు - 12'.0". **రిజర్వు ధర : రూ.8,50,000/-; ధరావత్తు : రూ.85,000/-; బిడ్ పెంపుదల : రూ.10,000/-**	అకౌంట్ నెం. 051711100001556 ఆంధ్రాబ్యాంకు, నాయుడుపేట శాఖ, బ్రాంచ్ కోడ్ : 0517, ఐయఫ్‌యస్‌సి కోడ్ : ANDB0000517

ఈ-వేలం ప్రొవైడర్ వివరాలు మరియు ఈ-వేలం వెబ్‌సైటు : పైనపేర్కొనబడిన ఆస్తిని ఈ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఈ-వేలము వేయబడును. పేరు : మెస్సర్స్ అంటార్స్ సిస్టమ్స్ లిమిటెడ్, అడ్రస్ : # 24, సుధ కాంప్లెక్స్, 3వ స్టేజి, 4వ బ్లాక్, బసవేశ్వరనగర్, బెంగుళూరు-560079, ఈ-వేలము పోర్టల్ : **www.tenderwizard.com/ANB**, హెల్ప్‌లైన్ నెంబర్లు : **080-49352000 / 18001026185/9994295433/ 9686196756**, ఈ-మెయిల్ ఐడి : **aravind.k@antaressystems.com,v.manohar@antaressystems.com**, వెబ్‌సైట్ : **www. antaressystems.com**, స్థానికంగా సంప్రదించు నెం : శ్రీ ప్రవీణ్ - **78934 32454**, హైదరాబాద్ నందు సంప్రదించు నెం.శ్రీ విజయకుమార్ - **72070 42074**. పై తెల్పిన ఆస్తుల ఈ-వేలం పైన తెల్పిన ఈ-వేలం సర్వీసు ప్రొవైడర్/ర్స్ ద్వారా జరుపబడును ఈ-వేలం, ఈ-వేలం బిడ్ ఫారం మరియు వివరమైన నియమ నిబంధనల గురించి అదనపు వివరాలను ఆంధ్రాబ్యాంకు, అధీకృత అధికారిని (సంప్రదించవలసిన ఫోన్ : **0861-2325198/2327304**) నుంచి మాత్రమేకాక దిగువవెబ్‌సైట్‌ల నుండి కూడా పొందవచ్చును. **1) www.antaressystems.com 2) www.andhrabank.in 3) www.tenders.gov.in.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూలు 8(6) మరియు 9 ప్రకారం ఋణగ్రహీత(ల)కు/హామీదారు(ల)కు/తనఖాదారు(ల)కు ఇది ఒక నోటీసు కూడా.

తేది : 05-01-2018, స్థలం : నెల్లూరు

సం/- అధీకృత అధికారి, ఆంధ్రాబ్యాంక్.

ఆంధ్రాబ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

హరనాథపురం శాఖ, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్ : 0861 - 232655

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/ 8(6))

From : శ్రీ ఎ. వెంకట రమణ, చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి, హరనాథపురం శాఖ, ఆంధ్రాబ్యాంక్ 2002లోని చట్టం 54 క్రింద

To: 1) ఋణగ్రహీత/ తనఖాదారు : బిల్ల రాధిక, భర్త : శ్రీ బిల్ల ప్రసాద్, ఫ్లాట్ నెం.201, రోషిక్ హైట్స్, నజీర్ తోట, సాయిబాబా గుడి ప్రక్కన, నవాబ్‌పేట, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఎ.పి. 2) హామీదారు(లు)/ సహ-అర్జీదారు : 2) శ్రీ బిల్ల ప్రసాద్, తండ్రి : శ్రీ పెంచలయ్య, ఫ్లాట్ నెం.201, రోషిక్ హైట్స్, నజీర్ తోట, సాయిబాబా గుడి ప్రక్కన, నవాబ్‌పేట, నెల్లూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఎ.పి.

అయ్యా, విషయము : ఆంధ్రాబ్యాంక్ వారికి ఋణపడిన సైకము వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (2002లోని చట్టం 54) క్రింద ఆస్తి విక్రయము గురించి.

సదరు చట్టం యొక్క సెక్షన్ **13(2)** క్రింద, **ది.04-06-2016న** డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మీరు మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము చెల్లించమని నా ద్వారా/ బ్యాంకు ద్వారా కోరినను, బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు

నేను ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.06-09-2017న** సదరు యాక్ట్ ప్రకారం సంక్రమించిన అధికారములతో భౌతికంగా స్వాధీనం చేసుకొనిన తురువాత కూడ మీరు **ఆంధ్రాబ్యాంక్‌కు** చెల్లించవలసిన మొత్తమును జమచేయలేదు. క్రింద పేర్కొనబడిన **ఆస్తి రిజర్వు ధర రూ.12,00,000/- (అక్షరాల పన్నెండు లక్షల రూపాయలు మాత్రము)** ఈ నోటీసు ఇచ్చిన తేదీ నుండి 30 రోజుల తరువాత టెండర్లు ఆహ్వానించుట/ బహిరంగ వేలము/ ఈ-వేలము పద్ధతిలో విక్రయించుట అనివార్యమైనది.

వేలం యొక్క తేది, సమయము మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయు ఈ-వేలము నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది, మరియు సదరు ఆస్తి అత్యధిక ధరను ఆఫర్ చేసిన వ్యక్తికి విక్రయించబడుతుంది.

మన ఉభయులకు ఆమోదయోగ్యమైన నియమనిబంధనలకు లోబడి ఆస్తి ప్రైవేట్ విక్రయం లేదా వ్యక్తుల నుండి కొటేషన్లను స్వీకరించుట ద్వారా కూడా అమ్మవచ్చు కనుక, మీకు ఏదేని ప్రైవేట్ విక్రయం లేదా కొటేషన్లను స్వీకరించుట ద్వారా ఆస్తిని అమ్మే ఉద్దేశ్యము ఏదేని ఉన్న యెడల ఈ లేఖ/ నోటీసు అందిన తేదీ నుండి 7 రోజుల లోపు నాకు తెలియజేయవచ్చు. లేనియెడల, మీకు అటువంటి ఉద్దేశ్యము లేదని గ్రహించి నేను పైన ఉదహరించిన విధముగా టెండర్లు/బహిరంగవేలము/ఈ-వేలము ఆహ్వానించుట ద్వారా ఆస్తిని అమ్ముటలో తదుపరి చర్యలను తీసుకొనెదను.

ఒకవేళ మీరు గాని **04-06-2016వ తేదీన మీకు పంపిన డిమాండ్ నోటీసునుసరించి** చెల్లించవలసిన సైకము తదుపరి జమకాదు వడ్డీ మరియు అన్ని విధములుగా బ్యాంకు వారికి ఈ తేదీ నాటికి అయిన ఖర్చులు, ఆస్తి అమ్మకమునకు నిర్దేశించిన తేదీకన్నా ముందుగా కాని, అమ్మకము రోజుకాని చెల్లించిన ఎడల, షెడ్యూలులో ఉదహరించిన ఆస్తి విక్రయించుట నిలిపివేయబడును.

ఆస్తి వివరములు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్, సత్యం జి నగర్ వద్ద గల సర్వే నెం.110/3, 110-2, 108/1లోని వృద్ధి నివాస్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ 'బి' బ్లాక్ ఫ్లాట్స్ నెంబు : 13(పి) మరియు 14 (పి)లోని 3వ మరియు 4వ అంతస్థులలో (డూప్లెక్స్ ఫ్లాట్) 1292 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలిపి) ఫ్లాట్ నెం.303 & 403 డూప్లెక్స్ రెసిడెన్షియల్ ఫ్లాట్, స్టిల్ట్ ఫ్లోర్‌లోని 90 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలిపి యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము; **తూర్పు :** శూన్యాకాశము; **దక్షిణం :** ఉమ్మడి కారిడార్; **పడమర :** ఉమ్మడి కారిడార్.

తేది : 03-01-2018
స్థలం : నెల్లూరు

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఆంధ్రాబ్యాంక్, హరనాథపురం శాఖ.

ఆంధ్రాబ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

నాయుడుపేట శాఖ, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్ : 08623 - 248065

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/ 8(6))

From : శ్రీ ఎ. వెంకట రమణ, చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి, నాయుడుపేట శాఖ, ఆంధ్రాబ్యాంక్ 2002లోని చట్టం 54 క్రింద

To: 1) ఋణగ్రహీత/ తనఖాదారు : శ్రీ బొడ్డు సుధాకర్, తండ్రి : శ్రీ రామాంజనేయులు, ప్రొప్రైయిటర్ సాయి సుధా బ్రోకర్స్, కెవిఆర్ నాయుడు కాంప్లెక్స్, దర్గా రోడ్, నాయుడుపేట, నివాసం : 3-4-19, చిన్న దర్గా వీధి, నాయుడుపేట - 524126. 2) హామీదారు(లు)/ సహ-అర్జీదారు : 2) శ్రీ చింతాకని శ్రీనివాసులు నాయుడు, తండ్రి : జయరామ్ నాయుడు, నెం.88-2ఎ, రాజగోపాలపురం, పెట్రోల్ బంక్ వెనుక, నాయుడుపేట - 524126.

అయ్యా, విషయము : ఆంధ్రాబ్యాంక్ వారికి ఋణపడిన సైకము వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (2002లోని చట్టం 54) క్రింద ఆస్తి విక్రయము గురించి.

సదరు చట్టం యొక్క సెక్షన్ **13(2)** క్రింద, **ది.26-02-2014న** డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మీరు మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము చెల్లించమని నా ద్వారా/ బ్యాంకు ద్వారా కోరినను, బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు

నేను ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.21-05-2014న** సదరు యాక్ట్ ప్రకారం సంక్రమించిన అధికారములతో భౌతికంగా స్వాధీనం చేసుకొనిన తురువాత కూడ మీరు **ఆంధ్రాబ్యాంక్‌కు** చెల్లించవలసిన మొత్తమును జమచేయలేదు. క్రింద పేర్కొనబడిన **ఆస్తి రిజర్వు ధర రూ.4,85,500/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రము)** ఈ నోటీసు ఇచ్చిన తేదీ నుండి 30 రోజుల తరువాత టెండర్లు ఆహ్వానించుట/ బహిరంగ వేలము/ ఈ-వేలము పద్ధతిలో విక్రయించుట అనివార్యమైనది.

వేలం యొక్క తేది, సమయము మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయు ఈ-వేలము నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది, మరియు సదరు ఆస్తి అత్యధిక ధరను ఆఫర్ చేసిన వ్యక్తికి విక్రయించబడుతుంది.

మన ఉభయులకు ఆమోదయోగ్యమైన నియమనిబంధనలకు లోబడి ఆస్తి ప్రైవేట్ విక్రయం లేదా వ్యక్తుల నుండి కొటేషన్లను స్వీకరించుట ద్వారా కూడా అమ్మవచ్చు కనుక, మీకు ఏదేని ప్రైవేట్ విక్రయం లేదా కొటేషన్లను స్వీకరించుట ద్వారా ఆస్తిని అమ్మే ఉద్దేశ్యము ఏదేని ఉన్న యెడల ఈ లేఖ/ నోటీసు అందిన తేదీ నుండి 7 రోజుల లోపు నాకు తెలియజేయవచ్చు. లేనియెడల, మీకు అటువంటి ఉద్దేశ్యము లేదని గ్రహించి నేను పైన ఉదహరించిన విధముగా టెండర్లు/బహిరంగవేలము/ఈ-వేలము ఆహ్వానించుట ద్వారా ఆస్తిని అమ్ముటలో తదుపరి చర్యలను తీసుకొనెదను.

ఒకవేళ మీరు గాని **26-02-2014వ తేదీన మీకు పంపిన డిమాండ్ నోటీసునుసరించి** చెల్లించవలసిన సైకము తదుపరి జమకాదు వడ్డీ మరియు అన్ని విధములుగా బ్యాంకు వారికి ఈ తేదీ నాటికి అయిన ఖర్చులు, ఆస్తి అమ్మకమునకు నిర్దేశించిన తేదీకన్నా ముందుగా కాని, అమ్మకము రోజుకాని చెల్లించిన ఎడల, షెడ్యూలులో ఉదహరించిన ఆస్తి విక్రయించుట నిలిపివేయబడును.

ఆస్తి వివరములు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నాయుడుపేట నగర్ పంచాయతి మరియు మండలం, అగ్రహారపేట, యల్.ఎ. సాగరం (యుఆర్ఎఎఫ్) కాళహస్తి బై-పాస్ దగ్గర, జువ్వలపాలెం రోడ్‌లోని సర్వే నెం.91-2బి, పట్టా నెం.231, వార్డు నెం.3లోని, బ్లాక్ నెం.11 వద్ద గల దగ్గరి డో.నెం.3-11-65లోని 9 అంకణాలు లేక 75.86 చ॥గ॥ల విస్తీర్ణము గల యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం వైపు :** 9'-0 వెడల్పు గల కొండూరు విజయమ్మకు చెందిన స్థలం; **తూర్పు వైపు :** 1'-0 వెడల్పు గల వెల్లంటేటి వరలక్ష్మికి చెందిన స్థలం; **దక్షిణం వైపు :** తల్లం వెంకయ్య ఆచారికి చెందిన వరండా. **పడమర వైపు :** 12'-0 వెడల్పు గల రోడ్డు.

తేది : 03-01-2018
స్థలం : నెల్లూరు

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఆంధ్రాబ్యాంక్, నాయుడుపేట శాఖ.

కాలు దువ్విన తమ్ముళ్లు

- దాడులకు దిగిన ఆనం, కన్నబాబు వర్గీయులు
- వావిలేరులో జన్మభూమి సభ రసాభాస

చేజర్ల : ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఇందుకు జన్మభూమి సభ వేదికైంది. ఇటీవల ఫ్లెక్సీల చించివేత, సమావేశాలకు గైర్హాజరు వంటివి సాగుతుండగా.. చేజర్ల మండలం వావిలేరులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి సభ రణరంగాన్ని తలపించింది. మాజీ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ నేత గూటూరు మురళికన్నబాబు వర్గీయులు నువ్వెంత అంటే నువ్వెంత అని దూషించుకుంటూ అధికారుల ఎదుటే ముష్టి యుద్ధానికి దిగారు. పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఒకరిపై ఒకరు పరస్పరం కేసులు సైతం పెట్టుకున్నారు. చేజర్ల ఎస్సై బాజిరెడ్డి కథనం ప్రకారం.. శుక్రవారం వావిలేరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. వ్యవసాయాధికారిణి శ్రీదేవి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన పనిముట్లు, పరికరాల వివరాలను వెల్లడిస్తుండగా ఆనం వర్గీయుడు అనంతనేని బాబు కలుగచేసుకుని తనకు లబ్ధిదారుల జాబితా ఇవ్వాలని పట్టుబట్టారు. జాబితా కార్యాలయంలో ఉందని, సభ అయ్యాక వస్తే అందజేస్తామని వివరణ ఇవ్వగా.. ఎంతకి వినకుండా జాబితా ఇవ్వాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కన్నబాబు అనుచరులు ఆయనను వారించే ప్రయత్నం చేశారు. దీంతో కొంతసేపు వాగ్వాదం చేసుకోగా.. చివరకు రెండువర్గాల వారు పరస్పరం ఘర్షణ దిగి దాడులకు పాల్పడ్డారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం ఆనం, కన్నబాబు వర్గీయులు పరస్పరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఇచ్చారు. వీటిపై విచారణ చేపట్టమని ఎస్సై చెప్పారు.

ఉత్తమ టీచర్‌కు సన్మానం



విడవలూరు: మండలంలోని దండిగుంట దళితవాడలోని ప్రాథమిక పాఠశాల టీచర్ భూమన శ్రీశైల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయ్యారు. ఈమెను తిరుపతిలోని సమతా భారత్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. సాయిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని ఈ అవార్డును జూపూడి ప్రభాకర్ చేతుల మీదగా అందుకున్నట్లు ఆమె తెలిపారు.

ఆంధ్రాబ్యాంక్

(భారత ప్రభుత్వరంగ సంస్థ)

బుచ్చిరెడ్డిపాలెం బ్రాంచ్, టెంపుల్ స్ట్రీట్, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 524305, ఫోన్: 08622-279432

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 6(2)/ 8(6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతలకు ప్రకటన (30 రోజుల ప్రకటన)

దిగువ వారి నుండి:
శ్రీ డి.మురుగానందం,
చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
బుచ్చిరెడ్డిపాళెం బ్రాంచ్ తరపున
ఆంధ్రాబ్యాంక్ చట్టం 54 ఆఫ్ 2002 క్రింద

దిగువ వారికి :

I.రుణగ్రహీత/తనఖా పెట్టిన వ్యక్తి
శ్రీ మహమ్మద్ అబ్దుల్లా,
తండ్రి అబ్దుల్ జబ్బార్,
B13/9-A రెండవ వీధి ,జమీల హాల్ దగ్గర,
ఖాజా నగర్, బుచ్చిరెడ్డిపాళెం.

II.కో ఆబ్లిగెంట్
శ్రీ షేక్ రియాజ్
తండ్రి ఇబ్రహిం
పేడూరు, మునులపూడి మెయిన్ రోడ్,
బుచ్చిరెడ్డిపాళెం.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద ఆంధ్రాబ్యాంక్‌కు బకాయివున్న మొత్తాన్ని రాబట్టు కొనుట కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

సదరు చట్టం క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించు కుంటూ సెక్షన్ 13(2) క్రింద 25-04-2017 తేదీ గల డిమాండ్ నోటీసు ద్వారా బ్యాంక్ డిమాండ్ చేసినప్పటికీ మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం తిరిగి చెల్లించ డంలో మీరు విఫలమైనందున 25-07-2017న దిగువ తెలిపిన ఆస్తిని నేను స్వాధీనం చేసుకున్నాను.

ఆస్తులను స్వాధీనం చేసుకున్న తరువాత కూడా ఆంధ్రాబ్యాంక్‌కు మీ నుండి బకాయి వున్న మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత రూ. 2,73,000/-ల రిజర్వు ధరతో దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించుట తప్పనిసరి అవుతుంది.

వేలం తేది మరియు సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు అమ్మకం నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది. అది విడిగా జారీ చేయబడు తుంది మరియు ఆస్తిని అత్యధిక ధరను ఆఫరు చేసిన వ్యక్తికి విక్రయించబడును.

ప్రైవేట్ అమ్మకం లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా ఏ వ్యక్తి కైనా ఆస్తిని విక్రయించేందుకు ఏదైనా అట్టి ప్రతిపాదన మీకు ఉంటే, బ్యాంక్ నిబంధనలకు లోబడి, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులలోగా ఆ విషయాన్ని నాకు తెలియజేయవచ్చును. ఆ విధంగా చేయడంలో విఫలమైతే అట్టి ప్రతిపాదన ఏదీ మీకు లేదనే నిర్ణయానికి వచ్చి ఇ-వేలం నిర్వహించడం ద్వారా ఆస్తి అమ్మకానికి నేను ముందుకు సాగుతాను.

సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కోసం నోటీసు ప్రచురణ తేదీ వరకు బ్యాంక్‌కు అయిన వ్యయం మరియు ఖర్చులతో సహా దానిపై తదుపరి వడ్డీతో 25-04-2017 తేదీ గల డిమాండ్ నోటీసులో నిర్దేశించిన విధంగా బకాయి వున్న మొత్తాన్ని మీరు ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కోసం నోటీసు ప్రచురణ తేదీ ముందుగా చెల్లిస్తే, షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తుల అమ్మకం కొరకు తదుపరి చర్య తీసుకోబడదు.

ఆస్తి షెడ్యూల్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, కొత్తకాశా పాలెం ఏరియా, బ్లాక్ నం.13, వార్డు నం.6, సర్వే నం. 60/A1లో D.No. B.6-13-360 దగ్గర గల 69.44 చ.గ.ల విస్తీర్ణపు నివాస స్థలం యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: PWD కాలువ తూర్పు: Md. అస్మతుల్ బసీర్‌కు అమ్మిన స్థలం. దక్షిణం: వీధి, పశ్చిమం: తలపాల ఏడుకొండలు స్థలం.

(డి.మురుగానందం)
చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి,
ఆంధ్రాబ్యాంక్ తరుపున, బుచ్చిరెడ్డిపాలెం బ్రాంచ్

తేది: 04-01-2018
ప్రదేశం: నెల్లూరు

ఆంధ్రాబ్యాంక్

(భారత ప్రభుత్వరంగ సంస్థ)

బాలాజీనగర్ శాఖ - నెల్లూరు జిల్లా, ఎ.పి. ఫోన్: 0861-2327216

ఇ-వేలం విక్రయ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 9)

రుణగ్రహీత/తనఖాపెట్టిన వ్యక్తి: శ్రీ యం. హరికుమార్ తండ్రి సుధాకర శర్మ, 27-17-44, బాలాజీనగర్ నెల్లూరు-524002, రుణగ్రహీత:రేణుక భర్త హరికుమార్, 27-17-44, బాలాజీనగర్, నెల్లూరు-524002. కో-ఆబ్లిగెంట్: శ్రీ యల్.శ్రీనివాసులు తండ్రి యల్. గిరిధర్ మోహన్, 27-1-908, గంగిశెట్టి వెంకయ్యవారి వీధి, బాలాజీనగర్ నెల్లూరు-524002 వారు ఆంధ్రాబ్యాంక్, బాలాజీనగర్ బ్రాంచ్ నుండి రుణసౌకర్యాలను వినియోగించుకుని 01-10-2017 నాటికి రూ.10,67,440/- + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలను బ్యాంకు తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఆంధ్రాబ్యాంక్ వారు దిగువ తెలిపిన విధంగా వెబ్‌సైట్/పోర్టల్ ద్వారా ఇ-వేలం ద్వారా నిర్వహించబడే ఇ-వేలంలో దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించాలని నిర్ణయించారు.

1. దిగువ ఇందులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తి రిజర్వు ధర రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు మాత్రమే)లుగా నిర్ణయించడమైనది మరియు దానికంటే తక్కువగా ఆస్తి విక్రయించబడదు.
2. ఇ-వేలంలో పాల్గొని ఆస్తిని కొనుగోలు చేయుటకు ఆసక్తి గల వ్యక్తులు రూ. 50,000/-(యాభైవేలు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని బయానా నిమిత్తం **EFT/RTGS/NEFT** ట్రాన్స్‌ఫర్ రూపంలో అధీకృత అధికారి, ఆంధ్రాబ్యాంక్, బాలాజీనగర్ బ్రాంచ్, నెల్లూరు పేరున **A/C.No. 018911100001594** ఆంధ్రాబ్యాంక్, బాలాజీనగర్ బ్రాంచ్, బ్రాంచ్ కోడ్: **IFSC:ANDB0000189** కు జమ అయ్యేలా డిపాజిట్ చేయాలి. బయనాను 07-02-2018న సా॥ 4.00 గం॥లోగా డిపాజిట్ చేయాలి.
3. కాగోరు కొనుగోలుదార్లు బయానా చెల్లించిన తరువాత తమ పేరును దిగువ తెలిపిన ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వద్ద నమోదు చేసుకొని వారి యూజర్ ఐడి, పాస్‌వర్డ్ పొందవలెను. కాగోరు కొనుగోలుదారులకు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపొందించుకోవడంలో అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలు చేయడంలో మరియు ఉచితంగా ఇ-వేలంపై శిక్షణ ఇవ్వడంలో కూడా సర్వీస్ ప్రొవైడర్ సహాయం అందివ్వగలరు.
4. చెల్లుబాటగు యూజర్ ఐడి/పాస్‌వర్డ్ కలిగి ఉన్న మరియు NEFT/RTGS ద్వారా బయానా చెల్లింపు నిర్ధారించబడిన కాగోరు కొనుగోలుదారు మాత్రమే అధీకృత అధికారి క్లియరెన్స్‌కి లోబడి ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు అర్హత పొందుతారు.
5. కనీస బిడ్ గణాంకం రూ. 10,000/-
6. ఆస్తి 08-02-2018న ఉ॥11.00 గం॥లకు మరియు మ॥ 12.00 (1 గంట) గం.మధ్య అమ్మకం ముగిసేంతవరకు/ఆగిపోయే వరకు ప్రతిసారి 5 నిమిషాలు అపరిమిత విస్తరణతో వెబ్‌సైట్ **https://www.antaressysystems.com (M/S. Antaras Systems Limited)** లో వేలం వేయబడుతుంది.
7. అత్యంత ధర/బిడ్ వేసిన బిడ్డరుకు ఆస్తి విక్రయించబడుతుంది మరియు అమ్మకం బ్యాంక్‌చే నిర్ధారణకు లోబడి ఉంటుంది.
8. కృతార్థుడైన బిడ్డరు/కొనుగోలుదారు ధర/బిడ్ మొత్తంలో 25% మొత్తాన్ని వెంటనే అంటే అదే రోజున లేదా మరుసటి పనిదినము పూర్తి కాకుండా సందర్భాన్ని బట్టి అధీకృత అధికారికి దాఖలు చేయాలి. అలా డిపాజిట్ చేయడంలో విఫలమైతే ఆస్తి తిరిగి వేలానికి ఉంచబడుతుంది.
9. మిగిలిన 75% మొత్తాన్ని కొనుగోలుదారు స్థిరాస్తి అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15వ రోజులోగా లేదా కొనుగోలుదారు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ మధ్య వ్రాతపూర్వకంగా అంగీకరించబడే అట్టి పొడిగింపు గడువులోగా డిపాజిట్ చేయాలి. నిర్ణీత గడువులోగా అట్టి మొత్త చెల్లించనట్లయితే డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేసుకోబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించేందుకు బ్యాంక్‌కు స్వేచ్ఛ కలదు.
10. అమ్మకం ధర రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు మాత్రమే)లుకు ఆపైన ఉన్నట్లయితే ఆదాయపన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకపు ప్రతిఫలాలపై 1% వంతున TDS మినహాయించుకుని దానిని ఆదాయపన్నుశాఖ వద్ద ఫారం సం.16-బిలో అమ్మకందారుగా బ్యాంక్ పేరు మరియు **PAN No. AABCA7375C** తెలియజేస్తూ TDS సర్టిఫికేట్ అసలు రశీదును బ్యాంక్‌కు దాఖలు చేయాలి.
11. ఆస్తి పైన బ్యాంక్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డరు బ్యాంక్ చార్జీలు కాకుండా ఆస్తిపై ఏదేని అథారిటీ యొక్క ఏదేని క్లెయిమ్/చార్జీలు/తాకట్టు రుణభారాలకు సంబంధించి సవివరంగా విచారణ జరుపుకోవాలి మరియు బిడ్ దాఖలు చేసే ముందు ఆస్తి యొక్క టైటిల్, విస్తీర్ణం, నాణ్యత మరియు పరిమాణం గురించి తమంత తాముగా సంతృప్తి చెందాలి. అమ్మకానికి ఉంచబడిన ఆస్తి సంబంధించి ఎటువంటి స్వభావం గల క్లెయిమ్, ఆస్తిపై చార్జీలు/ తాకట్టు రుణభారాలు లేదా మరియు ఏదేని విషయం మొదలగు వాటికి సంబంధించి ఆన్‌లైన్ బిడ్ దాఖలు తరువాత అంగీకరించబడవు. ఆస్తి అమ్మకానికి సంబంధించి బ్యాంక్ నిర్ణయమే తుదిగా ఉంటుంది, కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించుటకు వీలులేదు.
12. ఆస్తిని తనిఖీ చేసుకొనుటకు సంబంధించి ఆసక్తి గల పార్టీలు 22.01.2018న ఉ॥ 10.30 గం॥ నుండి సా॥5.00 గం. మధ్య తనఖీ చేసుకోవచ్చును మరియు దీనికి **శ్రీ వై.శివచంద్రబాబు, మేనేజర్, ఆంధ్రాబ్యాంక్, బాలాజీనగర్ బ్రాంచ్, నెల్లూరు. ఫోన్ నం. 0861-2346508** వారి ముందస్తు అనుమతి తీసుకోవాలి.
13. కొనుగోలుదారు స్థానిక పన్నులు, ఎక్సైజ్ సుంకం మరియు ఏదైనా ఇతర చట్టబద్ధమైన బకాయిలు చెల్లింపుకు బాధ్యత వహించవలసి ఉంటుంది. రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు అమ్మకం వర్తింపజేసేందుకు డాక్యుమెంట్లపై స్టాంప్ డ్యూటీలను కొనుగోలుదారు భరించాలి.
14. ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే విధానంపై సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ మీద ప్రదర్శించబడే నియమ నిబంధనల ప్రకారం ఆస్తి విక్రయించబడుతుంది.
15 ఎటువంటి కారణాలు తెలియజేయకుండా అమ్మకాన్ని రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు అధీకృత అధికారి హక్కును కలిగివున్నారు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు కార్పొరేషన్, నెల్లూరు టౌన్, వార్డు నం. 27లో సరస్వతి నగర్, శ్రవంతి స్కూల్ దగ్గర ప్లాట్ నం.45,46, నం S.564/2 వద్ద 688 చ.అ.లు (కార్పెట్ ఏరియా) మరియు 860 చ.అ.ల ప్లింత్ ఏరియాలో డి.నెం.27-7-978 కలిగిన "ఆర్.ఆర్. టవర్స్ అపార్ట్‌మెంట్స్ మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.1. మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 25 అడుగులు రోడ్, **తూర్పు:** 25 అడుగుల రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం.44, **పశ్చిమం:** ప్లాట్ నం. 37,38

పైన తెలిపిన ఆస్తి ఇ-వేలం ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా నిర్వహించబడుతుంది. పేరు:**M/s Antares Systems Limited,** చిరునామా: # 24, సుధా కంప్లెక్స్, 3వ స్టేజ్, 4వ బ్లాక్, బసవేశ్వర నగర్, బెంగుళూరు-560079. ఇ-వేలం పోర్టల్: **https://www.tenderwizard.com/ANB** ద్వారా హెల్ప్‌లైన్ నం.లు: 080-49352000/18001026185/ 9994295433/9686196756. ఇ-మెయిల్ ఐడి: **aravind.k@antaressystems.com, v.manohar@antaressystems.com** వెబ్‌సైట్: **www.antaressystemes.com** స్థానికంగా **సంప్రదించు నం: శ్రీ ప్రవీణ్-7893432454, హైదరాబాద్ సంప్రదించు నం: శ్రీ విజయకుమార్ -7207042074**

ఇ-వేలంకు సంబంధించిన తదుపరి వివరాలు మరియు-ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ ఫారం, మరియు సవివరమైన నియమ నిబంధనలను ఆంధ్రాబ్యాంక్, బాలాజీనగర్ బ్రాంచ్ (సంప్రదించు ఫోన్ నం. 0861-2346508) నుండి పొందవచ్చును. మరియు అవి దిగువ తెలిపిన వెబ్‌సైట్స్ **1. www.antaressystems.com, 2) www.andhrabank.in, 3) www.tenders.gov.in** లో కూడా లభిస్తాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని రూలు (6) మరియు రూలు 9 క్రింద పైన తెలిపిన రుణం యొక్క రుణగ్రహీత(లు)/గ్యారంటార్(లు)/తనఖా పెట్టిన వ్యక్తి(లు) కూడా ఇది ప్రకటన.

ప్రదేశం: బాలాజీనగర్
తేది: 03-01-2018

సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
ఆంధ్రాబ్యాంక్, బాలాజీనగర్ బ్రాంచ్, నెల్లూరు

ప్రజా సంకల్ప యాత్ర

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండా డంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?

రైతు: సోనామసూరి సార్

జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?

రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..

జగన్: ఎంత దిగుబడి వస్తుంది?

రైతు: 25 బస్తాల వరకు..

జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?

రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.

జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?

రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది

జగన్: పాలలో అయినా మిగులుతోందా?

రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..

జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?

రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..






తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అకా







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వార సత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామా న్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

న ఉత్సాహం

Praja Sankalpa Yatra

రైతు బిడ్డగా..



లా చుట్టాలి..



క్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..



BIRTHDAY GREETINGS





DIRECT FINAL YEAR

■B.Tech, M.Tech, Diploma, B.A, B.Com, B.Sc, BBA, BCA, MBA, MCA, M.Phil (Part time). Maruthi Academy, Nellore : 93915 60120, 90320 30145. [NA-1243]

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9030030125, 126. [T-2601]

HOME TUTIONS



■నెల్లూరుటౌన్‌లో ప్లాట్లు కలవు. మీరు ప్లాట్లు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించండి: 95737 39032, 79810 44453. [N-0900674]

■తడ, మెయిన్ రోడ్డునకు శ్రీసిటి సమీపంలో ఇల్లు నిర్మించుకొనుటకు అనుకూలమైన వెస్ట్ ఫేసింగ్ 30 అం॥ల ప్లాట్ వెంటనే అమ్మకానికి కలదు. సెల్: 77939 75294. [NA-8603]

■బుచ్చిరెడ్డిపాళెం హైస్కూల్ రోడ్డునకు వెంటనే ఇల్లు నిర్మించుకొనుటకు DTCP వెంచర్ నందు ప్లాట్స్ కలవు. ప్లాట్ : 3,75,000/- బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్: 94923 57386. [NA-8601]

■ ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో మాజీ డిఫెన్/ పారామిలటరీ ఫోర్సెస్ వాలని కొరకు ఒకే చోట 100-500 ఎకరాల అసైన్‌మెంట్, డికెటి పట్టాభూములు కావలెను. అమ్మదలచిన వారు ఏజెంట్స్ సం॥9849282079, 9618312389 [C-699313]

మా నూతన వెంచర్
శ్రీనగర్ అవెన్యూ
విక్రమసింహపురి యూనివర్సిటీ దగ్గర ఈనాడు ఆఫీసు ఎదురుగా, కాకుటూరు, నెల్లూరు
40 అడుగుల రోడ్లతో గేటెడ్ కమ్యూనిటీ
17 అంకణముల స్థలంలో 10 అం॥ల ఇండిపెండెంట్ ఇల్లు ₹18,00,000
25 అంకణముల స్థలంలో 12 అం॥ల ఇండిపెండెంట్ ఇల్లు ₹24,00,000/-
25 అంకణముల స్థలంలో 24 అం॥ల డూప్లెక్స్ ₹40,00,000/-
25,50,100 అంకణముల ప్లాట్లు అమ్మకమునకు కలవు
J.L.డెవలపర్స్
91606 73737, 98853 37373
92464 24425, 92913 51954

■SRKరియల్టర్స్‌గుంటూరు సిటీ రాజధానిలో ఇళ్ళు, స్థలాలు,పొలాలు,డ్యూప్లెక్స్ హౌస్‌లు,విల్లాస్, ప్లాట్లు అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొనదలచిన/ అమ్మదలచిన సంప్ర॥ లోన్ సౌకర్యం కలదు. Ph: 91608 40275 [G-676443]

FLAT FOR SALE

■నెల్లూరు పొదలకూరు రోడ్డు, కావేరి నగర్‌లో అధునాతనమైన పివిఆర్ ప్రైడ్ అపార్టుమెంట్ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. 85003 62799. [NA-2799]

PLOT FOR SALE

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి 6 కి.మీ దూరంలో మైపాడు బీచ్‌రోడ్డుకు కేవలం 11 మరియు 16 లక్షలకు ఇల్లు నిర్మింపస్తున్న మా లే అవుట్‌లో ఓపెన్ ప్లాట్లు మాత్రమే కలవు. 8500303535 [N-0900664]

■నెల్లూరు సిటి పరిధిలో NH-5 దగ్గర పద్మావతి గ్రీన్ సిటి వెనుక భాగములో వెంటనే ఇల్లు కట్టు కొనుటకు అనువైన ప్లా 18 అం॥ 5,49,000లకే ప్లాట్లు కలవు. సెల్: 95734 75039. [N-0900672]

■నెల్లూరు సిటి పరిధిలో బాలాజీనగర్‌కు దగ్గరలో పద్మావతి గ్రీన్‌సిటీ వెనుకవైపున 20, 30 అం॥లలో ప్లాట్లు కలవు. అం॥ కేవలం 30 వేలు మాత్రమే. సెల్: 99596 93689. [N-0900676]

■సంక్రాంతిబంపర్‌ఆఫర్,నగరవనం,స్పోర్ట్స్‌విలేజ్, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో 16 1/2 అం॥ ప్లాట్ : 1 లక్ష 69 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 1/4 Kg వెండి ఫ్రీ కొద్ది రోజులు మాత్రమే.సెల్: 88863 04710 [NA-8584]

■నెల్లూరు రైల్వే స్టేషన్‌కి 6 KM దూరంలో DTCP గేటెడ్ కమ్యూనిటీ అన్ని డెవలప్‌మెంట్స్‌తో అం: 35వేలు స్పాట్ రిజిస్ట్రేషన్‌పై బైక్ గిఫ్ట్ బ్యాంక్‌లోన్. ఫోన్: 80086 15946. [NA-8604]

LAND FOR SALE


■ తిరుపతి to 7KM. NH-18 A కు 292 మీ॥ దూరంలో 1.15 ఎకరాలలో రెసిడెన్షియల్/ కమర్షియల్ ల్యాండ్ TUDA Limitsలో 30Fts. రోడ్‌తో అమ్మకానికి కలదు. 9573997225, 8500059810. [H-695863]

HOUSE FOR SALE

■రెండు (అంతస్తుల) డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ కల ఇల్లు (New) అమ్మబడును. సంప్ర: 98499 99280, 97009 21539. [NA-8543]

■నెల్లూరు జిల్లా, పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ వీధి నందు గల 351/2 అం॥ స్థలము అందులో గల ఇల్లు 91/2 అం॥ గ్రౌండ్ ఫ్లోర్, 101/2 అం॥ 1వ ఫ్లోర్ అమ్మబడును. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్, రోడ్డు సౌత్ ఫేసింగ్. సంప్ర: 9440569852, 93980 45320 (నో బ్రోకర్స్). [NA-8599]

Chakri Home వారి
సంక్రాంతి ఆఫర్



1007 Sft / 2BHK Flat
~~19.50/-~~
18.50/- లక్ష
•ప్రధాని ఆవాస యోజన క్రింద సబ్సిడి వస్తుంది
•IT రిటర్న్ లేని వ్యాపారస్తులకు లోన్ సౌకర్యం కలదు
•గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయి.
ధనలక్ష్మీపురం, K.G.K కళ్యాణ మండపం ప్రక్కన
95054 07777

LEASE / RENT

■నెల్లూరు మాగుంటలేఅవుట్‌లో 3బెడ్‌రూమ్ ఫుల్ ఫర్నిచర్ AC, TV బెడ్స్‌తో బాడుగకు సిటీలో ఇళ్ళు, ఆఫీసులు, స్కూల్స్, షోరూమ్స్, లాడ్జిలు రెంట్‌కు కావాలన్నా / ఇవ్వాలన్నా. సంప్ర: 90004 35611. [NA-618]

TO-LET

■నెల్లూరు, బి.వి.నగర్, విశ్వసాయి కాలేజ్ ఎదురు, సెంట్రల్ బ్యాంక్ వెనుక 1400 Sft ఆఫీసులకు / బాడుగకు కలదు. (గ్రౌండ్ ఫ్లోర్). సెల్: 85008 53929. [N-861284]

■నెల్లూరు, శాంతినగర్, మెయిన్‌రోడ్‌లో డిసెంట్ హౌస్ అన్ని వసతులతో ఫ్యామిలీస్‌కి (15,000) ఇవ్వబడును మరియు ఆఫీసులకు కూడా ఇవ్వబడును. 91779 27162, 97000 13757 [NA-8490]



AYURVEDAM

■శృంగార సమస్య శ్రీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

BUSINESS OFFER

■జెంట్స్ / లేడీస్ మీరు చేసేపని చేసుకుంటూనే పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేసే అదనపు ఆదాయం పొందే వ్యాపార అవకాశం. నో ఇన్వెస్ట్‌మెంట్. సంప్రదించండి: సెల్: 7993665013. [NA-8492]

■25 సం॥లు సేవ అనుభవంగల సంస్థ నందు ఫ్రాంచేజీలను ఆహ్వానించడమైనది. మార్కెటింగ్ లీడర్స్, MLM, మెడికల్ రిప్రజెంటివ్స్ అందరూ అర్హులే. ఫోన్: 90595 70248, 70138 06451 [V-740]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

KARATE

■కరాటే క్లాసులు ప్రారంభం : Body Fitness మరియు Self defence and Confidence కొరకు సంప్రదించండి : 86086 00825, 80159 55569. [NA-1320]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/- వివరాలకు సంప్ర: 939839489, 9700312405. [T-6960]

HEALTH CARE

■Dr. I.LN Reddy MD (Neuro, Psy) త్రాగుడు, గుట్కా మాన్పించబడును. నరముల బలహీనత, సెక్స్ బలహీనతలకు ప్రత్యేక చికిత్స. విజయ క్లినిక్, నెల్లూరు. సెల్: 89780 78377. [NA-6717]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]



■ Wanted Marketing Executives and Office Boy for Lubricant Company. Required Only Lubricant Experienced Candidates. Call Me on: 9515313377. [T-972]

■Wanted Exp-Faculties to teach M.S.Office & Computer Hardware. Preference for MCA & MBA Faculties. Contact: Cell: 98661 11223 [N-0900668]

■Wanted Experienced Facultes for Tailoring, Beautician, M.S. Office, Java, Hardware, Logistics, Banking Course. Contact: 95153 87424. [N-608237]

■Need House Keeping Supervisors With mum One Year Experience. Contact : 80191 92255. [N-608236]

■Wanted Lady Teachers for K.G. Classes, Primary Classes and Study Teachers. Contact: 90000 55135. [NA-8522]

■ Part/Full time online computer Jobs. Just Typing words. Earn 6000/- to 15500/- P.M. Daily Payments. Cell: 9100358988, Nellore [NA-8574]

■Wanted Lady Office Assistent Cum Councillor in Reputated Institute Qul: B.Tech, Degree, Address Nellore. Cont: 81798 98924, 79898 95387. [NA-8600]

■Wanted Maths Teacher to Teach VI to VIII Classes. Minimum Salary: 15,000/- Contact: Silpa School, Revenue Colony, Nellore. Cell: 94419 01135. [NA-7201]

■TITAN Wanted Sales Staff. Contact: World of Titan, Opp. Komala Vilas, Trunk Road, Nellore. Ph: 0861-2336005, 2359290. [NA-423]

■Wanted Medical Representatives for NELLORE HQS. Fresh or 1 Year experienced. Contact: SERON Pharma Pvt. Ltd. Cell: 96009 80499, 96000 91356. [N-179]

■Wanted Lady Accountant with Right Attitude with Knowledge of Accounts & Experience. Qualification: B.Com/Any Degree with Knowledge of Computers and Tally Necessary. Salary According to skills & experience. Cont: Dr. Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■Wanted Young Enthusiastic Computer Professionals with MCA/B.Tech.M.Sc (co mp) with good technical skills for crea tive work on Youtube etc., Nature of work will be Multitasking of works realated to Com puters & Opportunity to learn rare skills needed for our Hospital. Part time/Full time/ Housewives (Work from Home) can also contact. Only Passionate willing to learn with right attitude & advan cing their career along with earning are preferred. Cont: Dr. Andal Lakshmi Ferti lity clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■వెంకటగిరిలోని G.S.T. ఆఫీసు నందు పని చేయుటకు Tally తెలిసినవారు కావలెను. సంప్ర: 98491 66576, 79814 82284. [N-0900577]

■ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హత: 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620. [G-676345]

■APలో నిరుద్యోగులకు శుభవార్త గవర్నమెంట్ సంస్థనందు కాంట్రాక్ట్ పద్ధతిలో జాబ్స్ కలవు. అ: 10th, ఇంటర్, డిగ్రీ, వ: 18-35 సం॥ సంప్ర: 91000 92533 [G-676725]

■ప్రముఖConsultancyనందుTely Calling & Marketing విభాగంలో పని చేయుటకు డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. సంప్ర: 89854 71382. [N-608235]

■మా షాపు నందు పనిచేయుటకు జెరాక్ మెషిన్, లేడి ఆపరేటర్ కావలెను. సంప్రదించండి: శ్రీ కృష్ణ జెరాక్స్, విజయమహల్ గేట్, నెల్లూరు. సెల్: 8897808747. [N-0900660]

■A.P.లో నెం.1 సంస్థగా కొనసాగుతున్న SP సంస్థ నందు పర్మినెంట్‌గా పని చేయుటకు 7 th నుండి ఏదేని డిగ్రీ చేసిన 25 సం॥లోపు యువతీ, యువకులు కావలెను. సెల్: 82970 63382. [N-0900656]

■A.P. లో నెం 1 గా కొనసాగిపోతున్న S.W. సంస్థ నందు ఉద్యోగాలు 10th to Degree 25 సం॥ లోపు యువకులు కావలెను. జీతం: 10,000/- సంప్ర: 83285 88636. [N-0900973]

■A.P. లో నెం 1 గా పేరుపొందిన Govt కల్గిన HPI కంపెనీలో 10th any Degree. P/F స్త్రీ/ పులకు జాబ్ కలవు. రూం ఫ్రీ. భోజన వసతి. జీ: 8 వేలు to 12 వేలు. 86397 39991. [N-608234]

■నెల్లూరు, గూడూరు, రాపూరు, ఆత్మకూరులోని మొబైల్ షోరూం నందు పని చేయుటకు అనుభవం కలిగిన మేనేజర్స్,క్యాషియర్స్,సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్, మొబైల్ టెక్నీషియన్స్ కావలెను. 96406 60066. [N-608239]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టెలీకాలర్స్, అకౌంటెంట్, C.R.O, P.R.O సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ, జీతం: 6వేలు- 15వేలు. ఫోన్:9492357386 [NA-8573]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పని చేయుటకు ఆయా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలీకాలర్స్ కావలెను. MGB మాల్ వెనుక, దర్గామిట్ట. సెల్: 98493 79009. [NA-8585]

■SBILifeInsuranceకిఅడ్వైజర్స్‌కావలెను.నెలకు రూ.30,000/-సంపాదించండి.ఉద్యోగ,విదేశీయానవకాశం. అ: ఇంటర్/డిగ్రీ, వ: 30 సం॥ పైబడి Stifend Rs. 1000x3 Months. 99898 08871. [NA-8589]

■PSDR రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు అనుభవజ్ఞులైన టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: 10 to 25 వేలు. సెల్: 81066 44779. [NA-8595]

■రాఘవ ఆటోఫైనాన్స్ నందు పని చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: నిప్పోసాయి బాబ గుడి ఎదురు, నిప్పో సెంటర్, నెల్లూరు. సెల్: 76808 80218. [NA-7199]


■మా సంస్థ నందు పని చేయుటకు, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన. ఫోన్: 89776 64451, 80999 44495. [NA-8588]

■లేడీస్ బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. కెవిఆర్ పెట్రోల్ బంక్ దగ్గర. సెల్: 99660 97869. [NA-1318]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు అనుభవం కలిగిన మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగస్తులు కూడాఅర్హులే.జీతం:75వేలు+కారు. (రిసెప్షనిస్ట్ కావలెను.) సెల్: 87909 70484. [NA-8602]

■ఫైయిత్ డా॥ రమణి B.P.T, MIAP 10th పరకు చదివినఅమ్మాయిలుఫిజియోఅసిస్టెంట్స్‌గా,ఆయ కావలెను.జీతం:6వేలు.మధురస్వీట్స్‌ఎదురువీధి, బృందావనం, నెల్లూరు-1, సెల్: 92464 65433. [NA-8579]

■జిల్లాలో సూర్య కంపెనీ (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమా (P/F). A: 17 to 25. ఫోజు, రూంఫ్రీ. 95503 80654, 85230 91002. [R-0980640]



మిగతా 11వ పేజీలో

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం

■ చంద్రబాబు అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

■ వైఎస్సార్ సీపీ రీజినల్ ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి



నాయకులతో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

నెల్లూరు(సెంట్రల్):

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని వైఎస్సార్ సీపీ నేతలు స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రజలకు చెబుతున్న అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ రీజినల్ ఇన్‌చార్జి సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పార్టీ స్థితిగతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, పార్టీ నెల్లూరు, తిరుపతి పార్లమెంటు జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కిలివేటి సంజీ వయ్య, ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేకపాటి గౌతమ్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోవూరు నియోజక వర్గ సమన్వయకర్త నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, జెడ్పీ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వకర్త మేరిగ మురళీధర్‌తో పాటు సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, సీజీసీ సభ్యుడు నేదురమల్లి పద్మనాభరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ సీపీకి మంచి పట్టు ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు అందడం లేదని, చంద్రబాబు మోసపూరిత మాటలతోనే నెట్టుకొస్తున్నారే విషయం క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియచేద్దామన్నారు. అందరం కలిసికట్టుగా రానున్న ఎన్నికలను ఎదుర్కొందామన్నారు. త్వరలో జిల్లాకు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర వస్తున్నందున విధివిధానాలపై చర్చించారు. అదేవిధంగా ఇటీవల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన రచ్చ బండ, పల్లెనిద్ర కార్యక్రమాల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి నియోజకవర్గం నుంచి సమాచారాన్ని సేకరించారు. రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో పార్టీ బలంగా ఉందనే విషయాన్ని ఇన్‌చార్జికి జిల్లా నేతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల నుంచి పార్టీబలోపేతానికి సూచనలు, సలహాలు స్వీకరించారు.

‘జన్మభూమి’తో పేదలకు ఒరిగేదేమీ లేదు

■ సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు:

జన్మభూమి–మా ఊరు కార్యక్రమం వల్ల పేదలకు ఒరిగేదేమీ లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నెల్లూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దుగ్గుంట పంచాయతీ కొనగలూరులో విలేకరులతో మాట్లాడారు. జన్మభూమిలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు ఎందుకు పంపిణీ చేయడం లేదో చెప్పాలన్నారు. ఆశావాహులు జన్మభూమి గ్రామసభలకు వెళ్లి పింఛను రాక ఉసూరుమని వెనుతిరిగి వస్తున్నట్టు తెలిపారు. పోలవరం, రాజధాని పేరుతో సీఎం రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారన్నారు. అభివృద్ధి చేయడం చంద్రబాబుకు చేతకాదని, గతంలో కూడా జన్మభూమి గ్రామసభల్లో నెలకు రూ.75 పింఛను లెక్కన మూడు నెలలకు కలిపి రూ.225 అందజేసేవారన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితే రూ.2 వేలు వంతున పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతం గురించి తెలియవారు జన్మభూమి తొలిరోజున ఇదే పంచాయతీ గ్రామసభలో పాల్గొన్నట్టు మంత్రి సోమిరెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఆయనకు ఇక్కడి పంచాయతీలో అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలా లేక అనుమతులా కూడా తెలియకుండా మాట్లాడారన్నారు. ఈ ప్రాంతంపై ఆయనకు అభిమానం ఉంటే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకుంటారన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్టు తెలిపారు. మండలంలో రూ.9.45 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్టు పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని తమ కుటుంబం కనిపెట్టుకుని ఉందని, కనుకనే ప్రజలు తమను ఆదరిస్తున్నట్టు తెలిపారు. వరుసగా గ్రామాల పేర్లు చెప్పలేని వారు ఇక్కడకు వచ్చి చేసే అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. అభివృద్ధిలో పోటీపడి ఓట్లు అడిగితే బాగుంటుందన్నారు. సమావేశంలో ఎంపీపీ కోనం బ్రహ్మయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి భాస్కర్‌గౌడ్, యూత్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు వెంకురెడ్డి, కేతు రామిరెడ్డి పాల్గొన్నారు.

రోజాను కలిసిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు



రోజాకు వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఐక్యవేదిక నాయకులు

నెల్లూరు(వీఆర్సీ సెంటర్): వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే ఆర్.కె.రోజాను శుక్రవారం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక నాయకులు కలిశారు. నగరంలోని పురమందిరంలో ‘జగనన్నకోసం’జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు వచ్చిన ఆమెకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌తో వెళ్లిన ఐక్యవేదిక జిల్లా చైర్మన్ పి.కృష్ణ అందజేశారు. తమ సమస్యలను ఎమ్మెల్యే రోజాకు వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో 24వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని జీతాలతో దుర్భరజీవితాన్ని గడుపుతున్నారని, గత ఎన్నికల్లో టీడీపీ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామంటూ హామీ ఇచ్చిందన్నారు. అయితే వివిధ కమిటీల పేరుతో కాలాయాపన చేస్తూ దగా చేయడం వలన ఈ నెల 27వ తేదీ నుంచి సమ్మెలో దిగుతున్నామన్నారు. తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. రోజా స్పందిస్తూ తమ పార్టీ మద్దతు ఉంటుందని, మీకందరికీ న్యాయం జరగాలంటే జగనన్నను అధికారంలోకి తీసుకురావాలన్నారు. రోజాను కలిసినవారిలో ఐక్యవేదిక నాయకులు హరిత, రామయ్య, జీవీఎస్‌బాబు, సుమన్, శరత్, ఇంతియాజ్, సంజయ్,సునీల్, హజరత్‌వలి ఉన్నారు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేడు

నెల్లూరు(క్రైమ్)/పొగతోట:

సీఎం చంద్రబాబు శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10.55 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి 11.45 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 12 గంటలకు అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరి 12.30 గంటలకు వెంకటాచలం మండలం కాకుటూరు చేరుకొని వీఎస్‌యూ నూతన భవనాలను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.15కు కాకుటూరు నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి 1.30కు నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడుకు చేరుకొని, అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి సంక్రాంతి సంబరాల్లో పాల్గొననున్నారు. వివిధ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి, రెండు నుంచి సాయంత్రం 4.30 వరకు జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొని, సాయంత్రం 4.45 గంటలకు రేణిగుంటకు పయనవమనున్నారు.

భారీ భద్రత ఏర్పాట్లు

సీఎం పర్యటన సందర్భంగా ఎస్పీ రామకృష్ణ ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టారు. కాకుటూరు, కోడూరుపాడును శుక్రవారం ఉదయం నుంచే పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌లు తనిఖీలు చేపట్టాయి. ఆయా ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు. ముందస్తు అనుమతి పొందిన వ్యక్తుల మినహా ఇతరులెవర్నీ సభా ప్రాంగణాల వద్దకు అనుమతించొవద్దని సూచించారు.

1221 మందితో బందోబస్తు

జిల్లాలోని 1221 మంది సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు. కాకుటూరులో ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, 4 సీఐలు, 16 మంది ఎస్సైలు, 35 మంది ఏఎస్సై / హెడ్‌కానిస్టేబుళ్లు, 129 మంది కానిస్టేబుళ్లు, 20 మంది మహిళా కానిస్టేబుళ్లు / హోంగార్డులు, 79 మంది హోంగార్డులు, 25 మంది ఏఆర్ సిబ్బంది, 40 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. కోడూరుపాడులో ఒక ఏఎస్పీ, ఎనిమిది మంది డీఎస్పీలు, 17 మంది సీఐలు, 42 మంది ఎస్సైలు, 130 మంది ఏఎస్సై / హెచ్‌సీ, 375 మంది కానిస్టేబుళ్లు, 61 మంది మహిళా కానిస్టేబుళ్లు / హోంగార్డులు, 150 మంది హోంగార్డులు, 25 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు, 60 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది ముఖ్యమంత్రి భద్రత విధుల్లో పాల్గొనున్నారు. గుంటూరు రేంజ్ డీఐజీ గోపాల్‌రావు శుక్రవారం నెల్లూరుకు చేరుకున్నారు.

సీఎం సభకు 350 స్కూల్ బస్సులు

■ కాన్వాయ్‌కు 50 కార్లు

■ నేడు పలు పాఠశాలలకు సెలవు

నెల్లూరు(టౌన్): జన్మభూమి–మావూరు కార్యక్రమంలో భాగంగా శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం కోడూరుపాడులో జరగనున్న బహిరంగ సభకు సీఎం చంద్రబాబునాయుడు రానున్నారు. ఈ సందర్భంగా రవాణాశాఖాధికారులు, పోలీసు అధికారులు బలవంతంగా 350 స్కూలు బస్సులను సీఎం సభ కోసం బలవంతంగా తరలించారు. బస్సులను శుక్రవారం రోజునే తరలించడంతో నెల్లూరు నగరంతో పాటు రూరల్ , కోవూరు , సర్వేపల్లి నియోజకవర్గాల్లోని పాఠశాలలకు అనధికారికంగా సెలవు ప్రకటించారు. సాధారణంగా స్కూలు బస్సులును ఇతర ఏ కార్యక్రమాలకు వినియోగించకూడదు. సీఎం వస్తున్నారని నిబంధనలు తుం గలో తొక్కేశారు. కార్యకర్తలను తరలించేందుకు పాఠశాలలకు రావాల్సిన బస్సులను సీఎం సభకు మరలచ్చడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, పలువురు విద్యావేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలను ప్రైవేటు, ఆర్టీసీ వాహనాలకు అద్దె చెల్లించి, తరలించాలే గానీ స్కూలు బస్సులను బలవంతంగా తీసుకెళ్లడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. టీడీపీ జిల్లా పార్టీ నాయకులకు ఖర్చులు తగ్గించేందుకు రవాణాశాఖ, పోలీసు అధికారులు స్వామి భక్తి చాటుకున్నారు. మొక్కుబడిగా స్కూలు బస్సులకు రూ.500 నామమాత్రపు అద్దె మాత్రమే చెల్లిస్తూ వాటిని తీసుకెళ్లారు.

బలవంతంగా 50 కార్ల తరలింపు

సీఎం సభకు స్కూలు బస్సులతో పాటు కాన్వాయ్ పేరుతో బయట రోజు వారి అద్దెకు తిప్పుకుంటున్న వారి 50 కార్లను బలవంతంగా రవాణా అధికారులు తీసుకెళ్లారు. అద్దెకి పంపించిన కార్లను సైతం ఆపి ప్రయాణికులను దించేసి పోలీసు పరేడ్ గ్రౌండ్‌కు తరలించారు. నామమాత్రంగా అద్దె చెల్లించి అధికారులు రోజువారి బాడుగకు వెళ్లే కార్ల యజమానుల నోట్లో మట్టిగొట్టారు. గతంలో ప్రభుత్వ కార్యక్రమాలకు తీసుకెళ్లిన అద్దె డబ్బులే ఇంతవరకు అధికారులు చెల్లించలేదని, ఈ అద్దె ఎప్పుడు చెల్లిస్తారో ఆ దేవుడికే తెలియాలంటూ కార్ల యజమానులు లబోదిబో మంటున్నారు.

రేపు

నగర బ్రాహ్మణ యువజన సేవా సంఘం ఎన్నిక

నెల్లూరు(దర్గామిట్ట): నగర బ్రాహ్మణ యువజన సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఈ నెల 7న ఎన్నుకోనున్నట్లు జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు జీ వాసుదేవరావు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పుప్పులవీధిలోని గురుదత్తాత్రేయ మందిరం పంక్షన్‌హాల్లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఉంటుందని చెప్పారు. తొలుత మద్రాస్ బస్టాండ్ సెంటర్‌లోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం నుంచి పాదయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ కార్యదర్శి కామేశ్వరరావు, ప్రసాద్, చంద్రశేఖర్, సురేష్, కే దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం

నెల్లూరు(బృందావనం): ప్రముఖ చిత్ర దర్శకుడు కేఎస్సార్ దాస్ 83వ జయంతిని పురస్కరిం చుకుని మనం చారిటబుల్ ట్రస్టు, కొండా సోదరుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ చలనచిత్ర దర్శకుడు రేలంగి నరసింహారావుకు జీవితసాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు నిర్వాహకుడు కొర్రపాటి విశ్వమైత్రి తెలిపారు. నగరంలోని పురమందిరంలో ఆదివారం రాత్రి 7 గంటలకు జరిగే కార్యక్రమానికి ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వీఎస్‌యూ ఉపకులపతి ఆచార్య వీరయ్య, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని వివరించారు. పవిత్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కొండా శేషగిరిరావు, కే కనకరాజు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని నేతాజీ పైలెట్ స్కూల్‌లో ఈ నెల 7న ఉదయం 10 గంటలకు వాకర్స్ ఇంటర్నేషనల్ తొలి క్యాబినేట్ సమావేశం నిర్వహించనున్నట్లు ఏరియా కో ఆర్డినేటర్ నేతాజీ సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, చైర్‌పర్సన్‌లకు సేవా కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లుగా వివరించారు. వాకర్స్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని వాకాటి నరసయ్య త్యాగరాజ కల్యాణ మండపంలో ఆదివారం త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆ కల్యాణ మండప కమిటీ అధ్యక్షుడు పుండరీకాక్షం తెలిపారు. ఉదయం నగరోత్సవం, త్యాగరాజ గానామృతం ఉంటుందని వివరించారు.

బంగారు వ్యాపారి అప్పగింత

నెల్లూరు(క్రైమ్): ఇంటి నుంచి అదృశ్యమైన బంగారు వ్యాపారిని పోలీసులు శుక్రవారం తల్లిదండ్రులకు అప్పగించారు. మూడో నగర ఎస్సై ఎస్ వెంకటేశ్వరరాజు సమాచారం మేరకు....సంతపేట కట్టెంపూడివారి వీధికి జీ ప్రసాదరావు కుమారుడు నాగార్జున అలియాస్ నాగు మండపాల వీధిలో బంగారు దుకాణం నిర్వహిస్తున్నాడు. డిసెంబర్ 31న ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన నాగార్జున సాయంత్రం భార్యకు ఫోన్ చేసి నూతన సంవత్సర వేడుకలకు హాజరై ఆలస్యంగా వస్తానని చెప్పాడు. ఈ నెల 1న ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా సెల్ స్విచ్ ఆపి ఉంది.గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఈ నెల 2న మూడోనగర పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్సై ఎస్ వెంకటేశ్వరరాజు కేసు నమోదు చేసి సెల్‌ఫోన్ సిగ్నల్స్, కాల్‌డీటైల్స్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. అప్పుల బాధలు తాళలేక షిర్డీకి చేరకున్నాడని తెలుసుకుని ఫోన్‌లో మాట్లాడగా, శుక్రవారం నెల్లూరుకు చేరుకున్నాడు. మూడోనగర ఎస్సై వెంకటేశ్వరరాజును కలవగా విచారించి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఉప్పెనలా తరలివచ్చిన యువత


ద్వారకానాథ్ ఆధ్వర్యంలో ర్యాలీగా వస్తున్న యువత



విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో...


ర్యాలీగా వస్తున్న రూరల్ యువత

వైఎస్సార్ సీపీ యువజన సదస్సు విజయవంతం

నెల్లూరు(సెంట్రల్): వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా యువత ఉప్పెనలా తరలివచ్చారు. రాబోయే ఎన్నికల్లో జగనన్న విజయానికి శాయాశక్తుల కృషి చేస్తామన్నారు. నగరంలోని పుర మందిరంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పీ రూప్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్న కోసం యువజన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన యువతతో నగరంలోని ట్రంకురోడ్డు కిక్కిరిసింది.

➡ నగరంలో డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యువజన విభాగం నగరాధ్యక్షుడు గంధం సుధీర్‌బాబు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ పాల్గొన్నారు.

➡ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో రూరల్ నియోజక వర్గ యువత వైఎంసీ మైదానం నుంచి ర్యాలీగా తరలివచ్చారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ మేఘనాథ్‌సింగ్, ఆనం కార్తీక్‌రెడ్డి, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

➡ వైఎస్సార్ సీపీ నేత పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు ప్రాంత యువత భారీగా తరలివచ్చారు.

➡ నెల్లూరు(వీఆర్సీ సెంటర్): 54వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు షేక్ జమీర్ ఆధ్వర్యంలో యువత ర్యాలీగా తరలివచ్చారు. నాయకులు అన్వర్, ప్రసాద్, జమీల్, ప్రశాంత్, ఖయ్యూం, చాన్, సాదిఖ్, నవాజ్, షరీఫ్, ఆలీం, షబ్బీర్ పాల్గొన్నారు.

–నెల్లూరు (వేదాయపాళెం): 31,32 డివిజన్‌కు చెందిన యువత యువజన సదస్సుకు ర్యాలీగా తరలివెళ్లారు. రాజారామిరెడ్డినగర్ సెంటర్, కొత్తూరు సెంటర్ నుంచి బైక్‌లపై ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. యువజన విభాగం నాయకుడు కూకటి వేణు, కూకటి ప్రసాద్, కొరపాటి మురళీనాయుడు, కే వంశీ, సుబ్బారావు, ఖాదర్‌మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

కారు అద్దాలు ధ్వంసం చేసి బ్రీఫ్‌కేస్ అపహరణ

నెల్లూరు(క్రైమ్): హోటల్ పార్కింగ్‌లో నిలిపిన కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులు అందులోని బ్రీఫ్‌కేసును అపహరించారు. ఈ ఘటన మద్రాస్ బస్టాండ్ సెంటర్‌లోని ఏ2బీ హోటల్ కారు పార్కింగ్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు.. పాతగుంటూరుకు చెందిన ఎండీ రహంతుల్లా తన బంధువుల వివాహానికి చెన్నైలో బంగారు నగలు కొనుగోలు చేసేందుకు కారులో వారితో కలిసి వెళ్లాడు. బంగారు నగలు కొనుగోలు చేసి గుంటూరులో డెలివరీ ఇవ్వమని ఆర్డర్ ఇచ్చి తిరిగి గుంటూరు బయలుదేరారు. నెల్లూరు చేరుకునేసరికి మధ్యాహ్నం కావడంతో మద్రాస్‌బస్టాండ్ సమీపంలోని ఏ2బీ హోటల్ పార్కింగ్‌లో కారును పార్క్ చేసి భోజనానికి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగుడు కారు ఎడమవైపు చివరన ఉన్న అద్దాలను పగులగొట్టి వెళ్లగా, కారుకు కొద్దిదూరంలో ఉన్న మరోవ్యక్తి ఘటనా స్థలానికి చేరుకుని కారులోని బ్రీఫ్‌కేస్‌ను దొంగలించాడు. అనంతరం దుండగులు ఇద్దరూ కలిసి పరారయ్యారు. భోజనం ముగించుకుని బయటకు వచ్చిన బాధితులు కారు అద్దాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. డోర్ తెరచి చూడగా బ్రీఫ్‌కేస్ కనిపించలేదు. సెక్యూరిటీ గార్డ్‌ను ఆరాతీయగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. హోటల్ హెచ్‌ఆర్ దృష్టికి తీసుకుపోగా, బయట జరిగే దొంగతనాలతో తమకు సంబంధం లేదని తేల్చిచెప్పాడు. హోటల్ పార్కింగ్ ప్లేస్‌లో జరిగితే మీకు సంబంధం లేదాని ప్రశ్నించగా బాధితులపై విరుచుకుపడ్డాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తామనగా మీకు దిక్కున్న చోట చెప్పుకోమని ఎదురుదాడికి దిగాడు. దీంతో బాధితులు డయల్ 100కు ఫిర్యాదు చేశారు. అనంతరం నాల్గోనగర పోలీసుస్టేషన్‌కు చేరుకుని దొంగతనం ఘటనతో పాటు ఏ2బీ సిబ్బందిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అపహరణకు గురైన బ్రీఫ్‌కేసులో 4 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.30వేల నగదు ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై రఘునాథ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. డ్యూటీలో ఉన్న సెక్యూరిటీగార్డ్, హెచ్‌ఆర్‌ను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఆయన మండిపడ్డారు. అనంతరం సీసీకెమెరా పుటేజ్‌లను పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు కార్పొరేట్ విద్యే లక్ష్యం

నెల్లూరు సిటీ: పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని వీఆర్సీ కళాశాలలోని జూనియర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి నెల్లూరులో ప్రయోగాత్మకంగా రెసిడెన్షియల్ కళాశాలను నిర్వహించినట్లు తెలిపారు. ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

రిసోర్స్ టీచర్స్ వినతి

నెల్లూరు(అర్బన్): సర్వశిక్ష అభియాన్‌లో 17 ఏళ్లుగా రిసోర్సు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తమను డీఎస్సీ –2017 ద్వారా భర్తీ చేయనున్న ఐఈడీఎస్ఎస్ స్కూలు అసిస్టెంట్ పోస్టుల్లో విలీనం చేయాలని ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేకావసరాల పిల్లలకు తక్కువ వేతనాలతో విద్యను బోధిస్తున్నామని తెలిపారు. జీఓ 39 ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన మెరిట్‌పై నియమించిన తమకు న్యాయం చేయాలని కోరారు. అసోసియేషన్ నాయకులు మారుతి శ్రీనివాస్, ప్రకాష్, రాజు, నారాయణ, ప్రసన్నరాజు పాల్గొన్నారు.

ఫార్మాసిస్టులకు గుర్తింపు ఇవ్వాలి

నెల్లూరు(పొగతోట): రూ.లక్షలు ఖర్చు చేసి ఫార్మసీ చేసిన ఫార్మాసిస్టుల భవిష్యత్తు అంధకారంలో ఉందని ఏపీ ఫార్మాసిస్టుల సమాఖ్య రాష్ట్ర నాయకుడు ఎస్ సుమన్ పేర్కొన్నారు. ఫార్మాసిస్టులకు గుర్తింపును ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలకు ఫార్మాసిస్టులను వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.


ధర్నా నిర్వహిస్తున్న ఫార్మాసిస్టులు

ఇళ్ల స్థలాల కోసం వినతి

నెల్లూరు(దర్గామిట్ట): హిజ్రాలకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని హిజ్రాల సంఘ నాయకురాలు ఆర్ అలేఖ్య కోరారు. ఈ మేరకు 44వ డివిజన్‌లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో మంత్రి నారాయణకు వినతిపత్రం అందజేశారు. జనార్దన్‌రెడ్డి కాలనీలో 35 మందిమి నివాసం ఉంటున్నామని తెలిపారు. ఎటువంటి జీవనోపాధి లేదని విన్నవించారు. నివేశన స్థలాలు, పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

నెల్లూరు రూరల్: : ఎస్సీ వర్గీకరణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంద పెంచలయ్య డిమాండ్ చేశారు. మినీబైపాస్‌రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా రిజర్వేషన్ ఊసే ఎత్తడం లేదన్నారు. నాయకులు బర్రె ప్రసాద్, బెజవాడ పాపయ్య, రామకృష్ణ, రమణయ్య, డేవిడ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో లాభాలు

నెల్లూరు రూరల్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి లాభాలు వస్తాయని త్రీఎఫ్ ఆయిల్ పామ్ డైరెక్టర్ ఆశన్ గోయెంక పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆయిల్‌పామ్ సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం మొక్కకు 85 శాతం, మొదటి నాలుగు సంవత్సరాలు హెక్టారుకు రూ.5వేలు సబ్సిడీ ఇస్తుందని వివరించారు.

మొక్కల పెంపకం

నెల్లూరు(దర్గామిట్ట): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని 26వ డివిజన్ కార్పొరేటర్ పిగిలాం ప్రవీణ పేర్కొన్నారు. తల్పగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీలో శుక్రవారం మొక్కల పెంపకం చేపట్టారు. టీడీపీ నాయకులు నరేష్, శేషయాదవ్, కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు బత్తల రాధయ్య, తదితరులు పాల్గొన్నారు.

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. **వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**
కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణతాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.
ఎర్రన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.
కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసి పోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుమదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట
నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒడ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ పయిస్
4) పోప్ 5వ పయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లైమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రభువుల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్త దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీనియన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్' పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌ఫూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31.'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహ్ ఒక్యార్
4) జెనిటో జొరాద్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్' అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జ్ వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



సాక్షి | శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు | శనివారం | జనవరి | 6 | 2018

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి





నిత్య జీవితంలో సైన్స్ ఒక భాగం

- మంత్రి నారాయణ
- ముగిసిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన
- జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 50 నమూనాలు





మాట్లాడుతున్న మంత్రి నారాయణ, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థికి జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి, తదితరులు

నెల్లూరు (టౌన్): నిత్య జీవితంలో సైన్స్ ఒక భాగమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్థానిక సుబేదారుపేటలోని సెయింట్‌జాన్స్ హైస్కూల్లో మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన శుక్రవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నారాయణ మాట్లాడారు. ప్రస్తుతం అమెరికా, రష్యాల సరసన భారత్ చేరిందన్నారు. పాఠశాల స్థాయి లోనే విద్యార్థులకు సైన్స్‌ను నేర్పించాలని సూచించారు. ప్రధానంగా సైన్స్‌కు బయలాజికల్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్‌లు ఉండాలని చెప్పారు. జిల్లాలోని మున్సిపల్ స్కూళ్లలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని వెల్లడించారు. రానున్న మూడేళ్లలో మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తయారు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో మున్సిపల్, జెడ్పీ స్కూళ్లలో ల్యాబ్‌లు, బెంచీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. మున్సిపల్ స్కూళ్లలో 70 వేల బెంచీలకు కొరత ఉందని చెప్పారు. రానున్న ఆర్నెల్లో అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 2800 పాఠశాలల్లో 2.8 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. అనంతరం డీఈఓ శామ్యూల్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2500 పాఠశాలల నుంచి 75 వేల మంది విద్యార్థులు సైన్స్ ప్రదర్శనను తిలకించారన్నారు. అనంతరం బయలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరానికి చెందిన 2018 క్యాలెండర్‌ను మంత్రి నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

జాతీయస్థాయికి 50 నమూనాల ఎంపిక

జాతీయస్థాయి ప్రదర్శనకు 50 నమూనాలను ఎంపిక చేశారు. వ్యక్తిగత విభాగం నుంచి 20, గ్రూపు విభాగం నుంచి 15, ఉపాధ్యాయ విభాగం నుంచి 15 మందిని ఎంపిక చేశారు. ఈ నెల 8 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగిసింది. పలు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జాతీయస్థాయికి ఎంపిక చేసిన 50 మందికి మంత్రి నారాయణ చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీల్లో విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. టీడీపీ జిల్లా పరిశీలకుడు మైథిలీ మనోహర్‌రెడ్డి, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, జిల్లా సైన్స్ అధికారి రాధారాణి, మాజీ ఎమ్మెల్యే శ్రీధరకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన నమూనాలు

వ్యక్తిగత విభాగంలో..

కిషోర్(జెడ్పీహెచ్‌ఎస్, దర్శి, ప్రకాశం), సౌమ్యశ్రీ(విజయభారతి స్కూల్, మదనపల్లి, చిత్తూరు), పుష్పసాయి(జెడ్పీహెచ్‌ఎస్, కలిదిండి, కృష్ణా), గోపిక ప్రియ(జెడ్పీహెచ్‌ఎస్, కామేపల్లి, ప్రకాశం), భవ్యశ్రీ(జెడ్పీహెచ్‌ఎస్, పీలేరు, చిత్తూరు), రామతరుణ్(జెడ్పీహెచ్‌ఎస్, పాలవెంకటాపురం, అనంతపురం), శివకౌండిన్య(జెడ్పీహెచ్‌ఎస్, సత్తెనపల్లి, గుంటూరు), పాయల్(స్టెన్సిలా హైస్కూల్, కర్నూలు), అజయ్(జెడ్పీహెచ్‌ఎస్, బుడతనపాడు, విజయనగరం), క్రాంతికుమార్(జెడ్పీహెచ్‌ఎస్, మేదరమెట్ల, ప్రకాశం), సాత్విక(జెడ్పీహెచ్‌ఎస్, చిన్నగొట్టిగల్లు, చిత్తూరు), అభిరామ్(ఏపీఆర్జీహెచ్‌ఎస్, తుని, తూర్పుగోదావరి), మురళి(జెడ్పీహెచ్‌ఎస్, కృష్ణాపురం, విజయనగరం), ఖాజామొహిద్దీన్ (జేఎస్ స్కూల్, అనంతపురం), వెంకటసాయికుసుమ(శివానీ హైస్కూల్, ఒంగోలు), యోగేష్(జెడ్పీహెచ్‌ఎస్, సోమల, చిత్తూరు), లిఖిత(విశ్వోదయ కావలి), రేవతి(జెడ్పీహెచ్‌ఎస్, పెనుబర్తి, నెల్లూరు), గణేష్(జెడ్పీహెచ్‌ఎస్, నెలివాడ, విజయనగరం), లక్ష్మీతనూజ(గుడ్‌షెపర్డ్ హెచ్‌ఎస్, నంద్యాల).

ఉపాధ్యాయ విభాగంలో..

చంద్రశేఖర్(జెడ్పీహెచ్‌ఎస్, మదనపల్లి, చిత్తూరు), ఫణిరాజ్‌మోహన్(జెడ్పీహెచ్‌ఎస్, ముసునూరు, కృష్ణా), మంజుల, జెడ్పీహెచ్‌ఎస్, పాలసముద్రం, అనంతపురం), నాగేశ్వరరావు(జెడ్పీహెచ్‌ఎస్, దర్శి, ప్రకాశం), గోవిందరాజులు(యూపీఎస్, చిన్నజంగంపేట. తూర్పుగోదావరి), యామినిపూర్ణతిలకం, ఎంపీపీఎస్, గాగులవారిపాళెం, గుంటూరు), బ్రహ్మానందం (జెడ్పీహెచ్‌ఎస్, గంగవరం, తూర్పుగోదావరి), రామ్మూర్తి(జెడ్పీహెచ్‌ఎస్, కల్లూరు, తూర్పుగోదావరి), శేఖర్(జెడ్పీహెచ్‌ఎస్, వేంపెంట, కర్నూలు), మీర్జాన్ (జెడ్పీహెచ్‌ఎస్, చెరుకూరు, ప్రకాశం), ఆంజనేయులు(జెడ్పీహెచ్‌ఎస్, మద్దూరు, పశ్చిమగోదావరి), సుధాకర్(జెడ్పీహెచ్‌ఎస్, పొదలకూరు, నెల్లూరు), రవీంద్రప్రసాద్(యూపీఎస్, కొత్తసత్రం, నెల్లూరు), పాల్‌దేవ్‌కుమార్(గుడ్‌షెపర్డ్, హెచ్‌ఎస్, నంద్యాల, కర్నూలు), గుణశేఖర్(జెడ్పీహెచ్‌ఎస్, చిన్నగొల్లపల్లె, చిత్తూరు).

గ్రూపు విభాగంలో..

మోహన్‌స్వరాజ్, మోహన్‌కృష్ణ(కృష్ణా), మహాలక్ష్మి, తాతారావు(తూర్పుగోదావరి), సోహైల్‌బాషా, రెడ్డి దిలీప్(చిత్తూరు), గుల్జార్‌భాను, శిరీషా(అనంతపురం), వాణిఅనూష, అశ్విని(తూర్పుగోదావరి), చందన, అనూష(చిత్తూరు), రాజేష్, పంచముఖి(పశ్చిమగోదావరి), నాగహర్షిత, అనూష(కడప), ఆకాష్, లక్ష్మణకుమార్(చిత్తూరు), హేమంత్‌కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి(కర్నూలు), జయకృష్ణ, ధనుష్(ప్రకాశం), తరుణ్, తిరుమలేష్(చిత్తూరు), యోగి, గోపి(ప్రకాశం), అనిల్, స్వామి(విజయనగరం), రమేష్‌కుమార్, అనిల్‌కుమార్(అనంతపురం).

తీరప్రాంత రక్షణలో కోస్టుగార్డు కీలకపాత్ర

- ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్
- పోర్టులో చార్లీ - 436 నౌక ప్రారంభం



ముత్తుకూరు: దేశ తీరప్రాంత పరిరక్షణ, భద్రతలో కోస్టుగార్డు కీలకపాత్ర పోషిస్తోందని ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టులో ఇండియన్ కోస్టుగార్డుకు చెందిన చార్లీ – 436 అనే ఇంటర్‌సెప్టర్ నౌకను శుక్రవారం రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ముంబై ఘటన తర్వాత దేశ తీరప్రాంత భద్రతపై శ్రద్ధ పెరిగిందన్నారు. ఏపీ పోలీస్, మెరైన్ పోలీస్, కోస్టుగార్డులు నిరంతరం తీరప్రాంత భద్రతపై దృష్టి సారించాయని వివరించారు. డీఐజీ ఏకే హర్బోలా, కృష్ణపట్నం పోర్టు సీఈఓ అనిల్ ఎండ్లూరి, కోస్టుగార్డు కమాండింగ్ ఆఫీసర్ అమిత్ ఉనియాల్, సీ – 436 నౌక కమాండెంట్ అంకుర్ బెనర్జీ పాల్గొన్నారు.

కోస్టుగార్డు నౌకలకు త్వరలో బెర్తులు

కృష్ణపట్నం కోస్టుగార్డు స్టేషన్‌కు త్వరలో శాశ్వత బెర్తులు సమకూరుతాయని కోస్టుగార్డు రీజియన్(ఈస్ట్) ఐజీ రాజన్ బర్గోత్రా పేర్కొన్నారు. ఐసీజీఎస్ సీ–436 నౌకతో కలిపి స్టేషన్ పరిధిలో నాలుగు నౌకలు గస్తీ నిర్వహిస్తాయని చెప్పారు. అత్యాధునిక సౌకర్యాలు కలిగిన నౌకలో కమాండింగ్ ఆఫీసర్‌తో పాటు 12 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు.

కేఎస్‌ఎస్‌పీఎల్‌లో గౌరవ వందనం

ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ గోపాలపురంలోని కేఎస్‌ఎస్‌పీఎల్ సెక్యూరిటీ కేంద్రంలో పర్యటించారు. సెక్యూరిటీ గార్డుల గౌరవ వందనం స్వీకరించారు. కేంద్ర పని తీరును ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వివరించారు. ఎస్పీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠభరితంగా టెన్నిస్ టోర్నీ

- బాలికల, బాలుర డబుల్స్ విజేతలుగా తెలంగాణ, తమిళనాడు
- నేడు సింగిల్స్ ఫైనల్స్



బాలుర డబుల్స్ విజేతలు

కావలి: పట్టణంలోని విశ్వోదయ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న డీఆర్ స్మారక విట్స్ అండర్ – 16 జాతీయ స్థాయి బాలికలు, బాలుర టెన్నిస్ పోటీల్లో శుక్రవారం డబుల్స్ విజేతులగా తెలంగాణ, తమిళనాడు జట్లు నిలిచాయి. సింగిల్స్ ఫైనల్స్ శనివారం జరగనున్నాయి.

డబుల్స్ విజేతలు

సంస్కృతి దామెర, స్మృతి భాసిన్ (తెలంగాణ) జట్టు లక్ష్మీ సాహితిరెడ్డి, జ్ఞానిత ఆశపు(ఆంధ్రప్రదేశ్) జట్టుపై 7 – 5, 6 – 3 స్కోర్‌తో విజయం సాధించింది. భూపతి శక్తివేల్, అనిరుధ్‌కుమార్ (తమిళనాడు) జట్టు ఆర్ణవ్ పతాంజీ (కర్ణాటక), హితేష్ (తమిళనాడు) జట్టుపై 6 – 4, 6 – 3 స్కోర్‌తో ఘన విజయం సాధించింది.

సింగిల్స్ ఫైనల్స్‌కు చేరిన వారు

బాలికల విభాగంలో లక్ష్మీసాహితిరెడ్డి (ఆంధ్రప్రదేశ్)పావని పాఠక్ (తెలంగాణ)పై 7 – 5, 6 – 1 స్కోర్‌తో విజయం సాధించారు. సంస్కృతి దామెర (తెలంగాణ) స్మృతి భాసిన్ (తెలంగాణ)పై 7 – 1, 6 – 4 స్కోర్‌తో విజయం సాధించారు. బాలుర విభాగంలో భూపతి శక్తివేల్ (తమిళనాడు), అమన్ దాహియా(హర్యానా)పై 6 – 1, 6 – 3 స్కోర్‌తో గెలుపొందారు. మోహిత్ భండిడ్యా (గుజరాత్) ఆర్ణవ్ పతాంజీ (కర్ణాటక)పై 6 – 2, 6 – 0 స్కోర్‌తో ఘన విజయం సాధించారు.

డబుల్స్ విజేతలకు కప్ ప్రదానం

బాలుర, బాలికల డబుల్స్ విజేతలకు ట్రోఫీ, రూ.50 వేల నగదు బహుమతులను విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో అందజేశారు. డబుల్స్‌లో రన్నర్స్‌గా నిలిచిన జట్లకు కప్‌లు, రూ.25 వేలను అందజేశారు. సింగిల్స్ సెమీఫైనల్స్ విజేతలకు కప్, రూ.12,500లను ప్రదానం చేశారు. టోర్నీ కమిటీ చైర్మన్ దొడ్ల లిఖిత్‌రెడ్డి, అనుమాలశెట్టి రామకృష్ణ, రిటైర్డ్ ఏఎస్పీ నాగేశ్వరరావు, రిటైర్డ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, వైద్యులు సుధాకర్‌రెడ్డి, కోటేశ్వరమ్మ, ఏఓ రామకృష్ణ, కోచ్‌లు, రెఫరీలు, అంపైర్లు, తదితరులు పాల్గొన్నారు.

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

జన ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

Praja Sankalpa Yaatra

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..